నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
సోమవారం | 25 మార్చి 2024 | www.navatelangana.com

కోటి తలంబ్రాల దీక్ష అద్భుతం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట లోని మార్కండేయ స్వామి దేవాలయంలో ఆదివారం గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వారు నిర్వహించిన గోటి తలంబ్రాల కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రామనామాన్ని స్మరణ చేస్తూ, గోటితో వడ్లను ఒలిచి, తమ భక్తిని చాటుకున్నారు. సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు గోటి తలంబ్రాలు తీసుకొచ్చి, మమ్మల్ని కూడా శ్రీరాముని కల్యాణ తలంబ్రాల్లో పాలు పంచుకునే మహా భాగ్యాన్ని కల్పించినందుకు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నట్లు పద్మశాలి సంఘం అధ్యకులు కాముని రాజేశం తెలిపారు. అనంతరం రామకోటి రామరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్ జిల్లా బాధ్యులు బైరినరేష్ చారి, శ్రీకాంత్, సురేష్, దేవేందర్, మహేష్, లక్ష్మణ్, నగేష్ జీ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని గణేష్ పల్లి గ్రామానికి చెందిన వడ్ల ఆంజనేయులు (48) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు.ఆదివారం ఈ విషయం తెలుసుకున్న మర్కుక్ జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్ రూ.5వేలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు కరుణాకర్‌రెడ్డి ,రూ.5వేలు, ఎంపిటిసి గోలి నరేందర్ ,రూ.3వేలు,గ్రామ స్థానిక కడుబొగ్గుల కరుణాకర్ ,రూ.2వేలు ఇవ్వగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ మెతుకు మంజుల శ్రీరాములు బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్ ష్, నర్సింలు, రామరాజు,నాగేష్,వెంకటేష్,నర్సింహా చారి,బాలరాజు,తదితరులున్నారు.

పెండింగ్ పనులకు మోక్షం ఎప్పుడు?

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలోని తొమ్మిది మండలాలతో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కేంద్రంలో పెండింగ్ పనులు పుష్కలంగా ఉన్నాయి. వీటి పరిస్థితి ఏమిటని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పనులు పూర్తి కాకపోవడం వల్ల ప్రజల రాకపోకలకు, వాహనదారులకు ఇబ్బందులుగా మారాయి. ప్రస్తుతం కేసీఆర్ గజ్వేల్‌లో శాసనసభ్యులుగా ఉన్న పనులు పూర్తి చేసేందుకు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు ముందుకు రావాల్సింది. ఇటీవల గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం పెండింగ్ పనుల పై సమావేశం ఏర్పాటు చేశారు. నిధులు మంజూరైన కొన్ని టెండర్లు పూర్తికాగా మరికొన్ని టెండర్ల దశలో ఉన్నాయి.

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రారంభించిన చాలా అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందానా ఉన్నాయి. కొన్ని పనులు ముగింపు దశకు చేరినా పూర్తికావడం లేదు. మరికొన్ని పూర్తిగా పెండింగ్లో పడ్డాయి. ఇంకొన్నింటికి గ్రీన్ సిగ్నల్ వచ్చినా పనులు ప్రారంభం కాలేదు. రూ.230 కోట్ల వ్యయంతో చేపట్టిన 'రింగు' రోడ్డు పూర్తిస్థాయి అనుసంధానం కాలేదు. మరో కీలకమైన రూ.43 కోట్ల విలీన గ్రామాల యుజీడీ పనుల ప్రతిపాదన ఫైలు ప్రభుత్వం ఆమోదం కోసం ఎదురుచూస్తోంది. అంతేకాకుండా భూసేక రణ పూర్తయి. రూ.2 కోట్ల నిధులు మంజూరైనా 'స్పోర్ట్స్ విలేజ్' పనుల్లో ముందడగుపడలేదు. కొత్త ప్రభుత్వంలో ఈ సమస్యల తీరేనా? అని ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

రింగు తిరగని రింగ్ రోడ్డు..

నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ సీఎం కేసీఆర్ చొరవ ఫలితంగా రూ.220 కోట్ల వ్యయంతో 2015లో గజ్వేల్ రింగు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. 16 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాక వివిధ కారణాలతో ఆ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. సుమారుగా 50 శాతం వరకు నిధులను ఖర్చు చేసిన కాంట్రాక్టర్ ఆ పనుల నుంచి తప్పుకున్నారు. దీంతో 2018 డిసెంబర్ 2021 డిసెంబర్ వరకు అంటే మూడేళ్ల నుంచి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ప్రచార సాధనాలు అనేక కథనాలు అందించాయి. అయినా సంబంధిత శాఖ అధికారులు ప్రభుత్వం కదల లేకపోయింది. అప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు పెద్దగా శ్రద్ధ చూపకపోవడం వల్లే పనులు పెండింగ్లో ఉన్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

దీంతో ప్రభుత్వం ఈ పనులను రూ.118 కోట్లతో రీ-టెండర్ చేయించి 2022 జనవరిలో పనులను పున: ప్రారంభించింది. పనుల్లో కొన్ని మార్పులు, చేర్పులుచేసి పనులు చేపట్టారు. ఈ క్రమంలో రింగు రోడ్డు లక్ష్యం 24 కిలో మీటర్లు కాగా 22.5 కిలో మీటర్ల మేర రోడ్డు పూర్తయింది.

2023 అక్టోబర్ మూడున అప్పటి మంత్రి హరీష్ రావు పనులు పూర్తికాకముందే రింగ్ రోడ్డును ప్రారంభించారు. ఎన్నికల షెడ్యూల్ వస్తుందని అధికార పార్టీ నాయకులు శిలాఫలకాలపై పేర్లు వేయించుకున్నారు. రింగ్ రోడ్డును

2023 అక్టోబర్ 3న రోడ్డును ప్రారంభించారు. దీనివల్ల ప్రస్తుతం కొంత భాగం వినియోగంలోకి వచ్చింది. కానీ జాలిగామ- ధర్మారెడ్డిపల్లి గ్రామాల మధ్య గజ్వేల్ రైల్వేస్టేషన్ సమీపంలో రైల్వే బ్రిడ్జి పెండింగ్లో ఉండడం వల్ల మిగిలిన 1.5 కిలో మీటర్ల మేర రింగు రోడ్డు పనులు నిలిచి పోయాయి. దక్షిణ మధ్య రైల్వేశాఖ నిర్లక్ష్యం వల్లే రింగురోడ్డు అందుబాటులోకి రావడానికి బ్రేకులు పడుతున్నాయని ఆర్అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. అదే విధంగా సంగాపూర్ రోడ్డు వైపున కూడా 200 మీటర్ల పొడవునా పనులు పూర్తి చేయాల్సి ఉంది.

పెండింగులో అండర్ డ్రైనేజీ..

పెండింగ్లో డ్రైనేజీ పనులు గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామాల్లో చేపట్టాల్సిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల ప్రతిపాదన పెండింగ్లో పడింది. గజ్వేల్, ప్రజ్ఞాపూర్లో రూ.156 కోట్లతో యూజీడీ పూర్తి చేయగా రెండో విడతలో మరో రూ.49 కోట్ల వ్యయంతో విలీన గ్రామాలైన ముట్రాజ్ పల్లి, క్యాసారం మధిర గ్రామాలైన రాజిరెడ్డిపల్లి, సంగుపల్లి లో పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు పంపి మూడేళ్ళ కావస్తున్న అప్పటి అధికార పార్టీ నాయకులు పట్టించుకోకపోవడం వల్ల ప్రతిపాదనలు మూలకు పడ్డాయి.

'స్పోర్ట్స్ విలేజ్' పనుల్లో ముందడుగేదీ?

గజ్వేల్లో మరో కీలకమైన ప్రాజెక్టు 'స్పోర్ట్స్ విలేజ్', ఆ పనుల్లో కూడా ముంద డుగు పడడం లేదు. రెవెన్యూ యంత్రాంగం పట్టణంలోని షాదీఖానా సమీపంలో ఏడా దిన్నర క్రితమే 560/1 సర్వే నెంబర్లో 20 ఎకరాల భూమిని కేటాయించి స్పోర్ట్స్ ఆథారి టీకి అప్పగించారు. అందులో అంతర్జాగంగా నిర్మించనున్న ఫుట్‌బాల్ కోర్టు కోసం ఇప్పటికే రూ.2 కోట్ల నిధులు కూడా మంజూర య్యాయి. కానీ పనులు ప్రారంభం కాలేదు. ప్రస్తుతం పెండింగ్లో ఉన్న ఈ భారీ అభివృద్ధి పనులను పూర్తి చేయడంపై కొత్త ప్రభుత్వం స్పందనఎలా ఉంటుందో అని అక్కడి ప్రజలు ఎదురుచూస్తున్నారు.

రేడియల్ రోడ్ల పరిస్థితి అంతేనా?

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రేడియల్ రోడ్లు ఇప్పటివరకు పూర్తిస్థాయిలో కాలేకపోయాయి. పట్టణంలో ముట్రాజ్ పల్లి రోడ్డు పూర్తిస్థాయిలో కాలేకపోయింది. సీఎం క్యాంప్ ఆఫీస్ వరకు పనులు పూర్తిచేసినా అధికారులు మిగతా రోడ్ల పనుల విషయంలో చేతులెత్తేశారు. పట్టణంలో పిడిచెడు రోడ్డులో ప్రభుత్వ ఆసుపత్రి



ముందున్న రోడ్డుకు ఒకే ఇల్లు అడ్డం ఉన్నప్పటికీ ఆయనకు తగిన న్యాయం చేసి రోడ్డును పూర్తి చేయవలసింది. కానీ రోడ్డు పూర్తి చేయకుండా అధికారులు చేతులెత్తేశారు. సంగాపూర్ రోడ్డు లో కమాన్ నుండి వాటర్ ట్యాంక్ వరకు రోడ్డు నిర్మాణం నిలిపేశారు. ఇక్కడ కొందరు కోర్టుకు ఒక వారికి కూడా న్యాయం చేయకుండా ఇల్లు తొలగిస్తామని అప్పటి ప్రభుత్వం అధికారులు చెప్పడంతో నివాస గృహాలు షాపులు తొలగింపు జరగలేదు. ఈ రోడ్డు కూడా సగంలోనే ఆగిపోయింది. రైల్వే స్టేషన్ అనుసంధానంగా నిర్మించాలని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారులకు ఆదేశించినా, ఇండ్ల తొలగింపు విషయంలో మున్సిపల్ అధికారులు స్పందించకపోవడం వల్ల కొందరు కోర్టుకు వెళ్లారు. 150 ఇళ్ల వరకు ఉండగా కేవలం 35 ఏళ్ల మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇచ్చినట్లు మిగతా వారికి ఇవ్వడంలో నిర్లక్ష్యం జరిగింది. దీంతో ఇల్లు తొలగించినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇస్తేనే మురికి కాలువ నిర్మించి విధంగా చేస్తామని నివాస గృహాల ప్రజలు చెప్తున్నారు. ఈ రోడ్డు ఏడు సంవత్సరాలు గడిచిన పూర్తి కాలేకపోయింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహించిన గజ్వేల్ కి ఇన్చార్జిగా అప్పటి మంత్రి హరీష్ రావు ఉన్నప్పటికీ ఆయన పట్టించుకోకపోవడం వల్లే ఏ పనులు కూడా పూర్తి కాలేదని స్థానికుల నుండి సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి.

ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నాపెద్ద తేడా లేకుండా అందరు కలిసి జరుపుకునే పండుగ హెూలీ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో కెసిఆర్ నాయకత్వంలో పండుగలకు ప్రాధాన్యత పెరిగిందని, అన్ని వర్గాల ప్రజలు పండుగలను సుఖ సంతోషాలతో జరుపుకున్నారని అన్నారు. చిన్నపిల్లలకు హెూలీ రంగులు కళ్ళల్లో పడకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు. రసాయనాలతో కూడిన హానికరమైన రంగులతో కాకుండా సహజమైన రంగులతో పండుగను జరుపుకోవాలని సూచించారు.

చేతికొచ్చిన పంటలకు ట్యాంకర్లతో నీరు



నవతెలంగాణ-కొండపాక

రోజు రోజుకు ఎండలు పెరగడం, భూగర్భ జల వనరులు తగ్గుతుండడంతో నీరందక పంటలన్నీ ఎండిపోతున్నాయి. చేతికొచ్చే సమయంలో ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం పెట్టుబడైన మిగులుతుందేమోనని పంట దాహార్తిని తీర్చడానికి పడరాని పాట్లు పడుతున్నారు. ఈ క్రమంలోనే సిద్దిపేట జిల్లా కొండపాకకు చెందిన మహేష్ అనే రైతు వరి పంటను కాపాడుకోవడానికి ట్యాంకర్లతో నీటిని పడుతున్నాడు. భూగర్భ జల వనరులు తగ్గడంతో బోర్ పోయకపోవడంతో.. వరి పంటకు నీరందకపోవడంతో.. బయటనుంచి ట్యాంకర్ల ద్వారా నీరు తెస్తూ పంటలకు పెట్టి కాపాడుకుంటున్నాడు.

అంబేద్కర్ జయంతి నూతన ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా భీమ్ వంశీ



నవతెలంగాణ-జహీరాబాద్

అంబేద్కర్ జయంతి నూతన ఉత్సవ కమిటీ కన్వీనర్‌గా రామచంద్ర భీమ్ వంశీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. కన్వీనర్ గా రాంచందర్ భీంవంశీ, కోశాధికారిగా కరణం రవికుమార్, కన్వీనర్లుగా కే.దశరథ్, ఆర్.నర్సింలు, బాలరాజ్, మచందర్, రాములు, బి.నాగేందర్, బి.వసంత్, బి.రామచందర్, ఎం.అంజయ్య, హెులియ రాములు, నిమ్మల కిష్టయ్య, మారుతి, తులసి రామ్ రాథోడ్, నర్సింలు, సలహాదా రులుగా మొగులయ్య గౌతం, శ్రీనివాస్, బి.నర్సయ్య,అశోక్ లెక్చరర్, డి.విఠల్, టి.అశోక్ కుమార్, కే.బిచ్చయ్య ఎ.స్.వరాలు జయరాజ్, బండి మోహన్, జి.అనంత్‌రావు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా భీమ్ వంశీ మాట్లాడుతూ.. ప్రపంచ మేధావి, విశ్వరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవ కమిటి కమిటీ కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

న్యాయవాదికి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

సీనియర్ న్యాయవాది గజ్వేల్ పట్టణానికి చెందిన మందమురళి ముదిరాజ్ నాంపల్లి క్రిమినల్ కోర్టు 10వ నెంబర్ స్పెషల్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఎంతో కష్టపడి ఉన్నతవిద్యను అభ్యసించిన సీనియర్ న్యాయవాది న్యాయమూర్తిగా నియమితులవడం పట్ల మిత్రులు ,ముదిరాజ్ లు హర్షం వ్యక్తంచేశారు. ఆదివారం న్యాయవాది నివాసంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన భవిష్యత్తులో ఇంకా మరెన్నో పదవులు పొందాలని ఆకాంక్షించారు. మంద మురళి ముదిరాజ్ కి గజ్వేల్ ముదిరాజ్ లు శాలువాతో సన్మానించడం జరిగింది. ఇందులో గజ్వేల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గుంటుకు శ్రీనివాస్ ప్రధానకార్యదర్శీ పిట్ల ఆంజనేయులు, నాగు, సామి, శేఖర్, శాతం సామి, నాగరాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి వివహనికి హజరైన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

బీఆర్ఎస్ మర్కుక్ మండల ఉపాధ్యాక్షులు బింగి లక్ష్మన్ యాదవ్ సోదరిని వివాహం కరీంనగర్ లోని ఓ ప్రయివేటు పంక్షన్ హాల్‌లో జరిగింది. మర్కుక్ బీఆర్ఎస్ నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించి ,శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాద్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పాపోల్ల రాజు,కర్రోళ్ళ నవీణ్,తదితరులున్నారు.

నిరుపేదలకు పుస్తెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గవర్నర్ సోమవనజ ఆధ్వర్యంలో ఇద్దరు నిరుపేదలకు పుస్తె మట్టెల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పేద అమ్మాయి రజిత పెళ్లి నిమిత్తం స్నేహ క్లబ్ గౌరవ అధ్యక్షులు పోకల సూర్యనారాయణ కన్యాకుమారి దంపతుల సహకారంతో మట్టెలు, బియ్యము ఇతర సామాగ్రి అందజేశారని, మరొక పేద అమ్మాయి మన్విత పెళ్లి నిమిత్తము డాక్టర్ అమీరిశెట్టి భాస్కర్ శైలజ దంపతుల సహకారంతో పుస్తె ,మట్టలు ,పెళ్లిచీర , బియ్యము, ఇతర పెళ్లి సామాగ్రి అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య నారాయణ కన్యాకుమారి, డాక్టర్ అమిరిశెట్టి భాస్కర్ శైలజ, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్స్ ఆత్మ రాములు ,వైకుంఠం ,వైస్ గవర్నర్లు బాలచంద్రం ,శివకుమార్ ,రామచంద్రం, వెంకటలక్ష్మి, మచ్చేందర్ , సభ్యులు పాల్గొన్నారు.

దిగుబడిలో విన్నర్..



నవతెలంగాణ-మద్దూరు

నూజివీడు సీడ్స్ వారి విన్నర్(ఎన్ఎమ్‌హెచ్8352) రకంతో అధిక దిగుబడులు సాధించవచ్చని ఆ కంపెనీ ఎంప్లాయిస్ టీఎం ప్రవీణ్‌రెడ్డి, ఎస్ఎస్ఓ రంజిత్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలంలోని భైరాన్‌పల్లి గ్రామానికి చెందిన యువరైతు బైటి రాజు సాగు చేసిన 'విన్నర్' రకం మొక్కజొన్నను ఆదివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతేకాకుండా ఆ పంటపొలం వద్ద రైతులతో కలిసి మెగా ఫీల్డ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విన్నర్ మొక్కజొన్న పంట గురించి రైతులకు వివరించారు. అలాగే విన్నర్ రకం మొక్కజొన్న సాగుచేస్తున్న పలువురు రైతులు మాట్లాడుతూ.. పంట తొలినాళ్లలో వచ్చే చీడపీడలను ఈ రకం సమర్థవంతంగా ఎదుర్కొన్నదని చెప్పారు. మొక్క వృద్ధి బాగా ఉండడంతో పాటు.. పెద్ద సైజులో కంకులను పెట్టిందన్నారు. ఇతర వాటితో పోలిస్తే..ఈ రకం సాగుతో దిగుబడి అధికంగా వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. కాగా ఈ ఫీల్డ్ డేలో భైరాన్‌పల్లి, బెక్కల్, కూటిగల్ గ్రామాలకు చెందిన 150మంది రైతులు పాల్గొన్నారు.

డ్రామా నేతలకు ప్రజలు బుద్ధి చెప్తారు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు నర్సారెడ్డి, ప్రతాప్ రెడ్డి కొత్త డ్రా మాలకు తెరలేపుతున్నారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బీజేపీ అధ్యక్షులు మనోహర్ యాదవ్ అన్నారు. ఆదివారం బిజెపి కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఆయన మాట్లాడుతూ.. నిన్న మొన్నటి వరకు ఇద్దరు ఒకే పార్టీలో ఉండి తిరిగి చిరో పార్టీలో చేరి రాజకీయాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు.ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసిఆర్ గజ్వేల్ పట్టణ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. ఈ సమావేశంలో నాయకులు నరేందర్, మహేందర్, వెంకటేష్, మైస విజయ్, సందీప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్న బీజేపీ సర్కార్

- ఎలెక్టోరల్ బాండ్స్‌తో బీజేపీకి లబ్ధి
- రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎలక్షన్ బాండ్లను తోసిపుచ్చిన సీపీఐ(ఎం)
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-పటాన్‌చెరు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ఆరోపించారు. పటాన్‌చెరు పట్టణంలోని శ్రామిక భవన్‌లో ఆదివారం జరిగిన పార్టీ సభ్యుల సమావేశంలో చుక్క రాములు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని.. అందులో భాగంగానే ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు కేజ్రీవాల్‌ను ఏ రకంగా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ ఎలెక్టోరల్ బాండ్స్‌తో లబ్దిపొందుతుందన్నారు. మెజార్టీ ఎస్‌బిఐ బాండ్స్ బీజేపీకే వున్నాయని ఎలక్షన్ కమిషన్ బహిర్గతం చేసిందని గుర్తు చేశారు. రాజకీయ పార్టీలు ఇచ్చిన ఎలక్షన్ బాండ్స్‌ను సీపీఐ(ఎం) తోసి పుచ్చిందన్నారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరించడం వల్లనే అధికారం కోల్పోయిందన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ హామీలను అమలు చేయాలన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో పార్టీ తరపున పెద్దయెత్తున ఆందోళన చేస్తామన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి సీపీఐ(ఎం) బరిలో ఉంటుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ (ఎం) అనేక కార్యక్రమాలు చేస్తుందన్నారు. అనంతరం పటాన్‌చెరు ఏరియా కమిటీ కార్యదర్శిగా ఎండి.వాజీద్ అలీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు, కార్యద ర్శివర్గ సభ్యులు రాజయ్య ఏ.మాణిక్యం, ఏరియా కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస రావు, అర్జున్, ఎంజీవీఎస్ ప్రసాద్,మూర్తి, బీవీఆర్‌కే ప్రసాద్, విష్ణు, నర్సింహారెడ్డి, జార్జ్, శ్రీనివాసరెడ్డి, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి స్నానం ఆరోగ్యకరం

నవతెలంగాణ-సిద్దిపేట



వ్యాసమహర్షి యోగ సొసైటీ ఆధ్వర్యంలో మట్టి స్నాన కార్యక్రమం చంద్రమౌళి గార్డెన్ లో ఆదివారం నిర్వహించారు. దాదాపు 80 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యాసమహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు నిమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మట్టి స్నానం నిర్వహించామని, హెూలీ సందర్భంగా నిర్వహించామని, రసాయనాలు లేకుండా చేయడం జరిగిందన్నారు. యోగ శిక్షకులు తోట సతీష్ మాట్లాడుతూ మట్టి స్నానం ఇది అనాదికాలం నుంచి ఉన్న పద్ధతని, నేటి యాంత్రిక యుగంలో దీనిని ఆచరించే వాళ్ళు తగ్గిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి విక్రంరెడ్డి, సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, గౌరవాధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య, చీఫ్ పాటర్న్ చిప్ప ప్రభాకర్, రాజేంద్ర ప్రసాద్, చకిలం రవి, తోట విశ్వం, శ్రీనాకర్ రెడ్డి, రంగారావు, భూపాల్, శ్రీధర్, రంగాచారి, సురేష్, రాజ్‌కుమార్, సాయితేజ, రాజమల్లయ్య స్వామి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదు



నవతెలంగాణ-పటాన్‌చెరు

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీలకు ఓట్లు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పటాన్‌చెరు పట్టణంలో నిర్వహించిన మెదక్ పార్లమెంటు జిహెచ్ఎంసీ 113 డివిజన్ 48 పోలింగ్ బూత్ ముఖ్య నాయకులు, పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశంలో నరసింహారెడ్డి మాట్లాడుతూ.. ఏటిగడ్డ కిష్టాపూర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ బాధితుల ఉసురుతో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోవడం ఖాయమని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలపైన బీఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుండి మెదక్ పార్లమెంటుకు ప్రాతినిధ్యం వహించిన కీర్తిశేషులు ప్రధాని ఇందిరా గాంధీ చొరవతో బిహెచ్ఎల్, బీడీఎల్, స్కూటర్ ఫ్యాక్టరీ, ఆల్విన్, ఐడిఎల్ వంటి అనేక ప్రభుత్వ రంగసంస్థలు, పరిశ్రమల కారిడార్లను తీసుకురావడంతో.. జిల్లాలో ప్రత్యక్షంగా మూడు లక్షలు, పరోక్షంగా మరో మూడు లక్షలమదికి ఉపాధి లభిస్తుందన్నారు. మొత్తం 18 లక్షల ఓటర్లలో ఆరు లక్షల మంది కార్మికులకు జీవనోపాధి కల్పించిన ఘనత కీర్తిశేషులు ఇందిరా గాంధీ, వారి తండ్రి కీ.శే ప్రధాని నెహ్రూ లకే దక్కుతుందన్నారు. సాగు, తాగు నీటిని ఉమ్మడి మెదక్ జిల్లాకు అదందిచిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనన్నారు. తొమ్మిది ఏండ్లలో బీజేపీ ఉమ్మడి మెదక్ జిల్లాకు ఒక పరిశ్రమ కూడా తీసుకురాలేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ హయాంలో రెండుసార్లు గెలిచిన ఎంపీ అభ్యర్థి కనీసం బీడీ గుర్తు పైన పుర్రె బొమ్మ కూడా తీయించలేకపోయాడని దుయ్యబట్టారు. తద్వారా పని లేక సిద్దిపేట, గజ్వేల్, మెదక్, దుబ్బాకలో లక్షల మంది మహిళా కార్మికులు ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లేస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతీ ఒక్కరి అకౌంట్లో రూ.15 లక్షలు వట్టి మాటలేనని ప్రజలకు అర్థమైందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రామ్‌రెడ్డి గతంలో కలెక్టర్‌గా ఉన్న సమయంలో కొండపోచమ్మ, మల్లన్నసాగర్ ప్రాజెక్టుల భుసేకరణ కొరకు ఆ ప్రాంత రైతుల పంట పొలాలను బలవంతంగా లాక్కొని రైతులకు నష్టపరిహారం, గృహ వసతి లేక అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని.. ఆ ఆత్మలు వెంటాడి వెంకటరామిరెడ్డి డిపాజిట్ రాకుండా చిత్తుగా ఓడిపోతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మతిన్, యువరాజ్,కిషన్, అతీక్, ఆసిఫ్, వడ్డే గోపాల్, అమీద్, వెంకట్‌రామ్, ఉమ్మర్, అర్షద్, జ్యోతి, లక్ష్మి, రాధ, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణ, పుష్పలత దంపతులకు సన్మానం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



ఆర్యవైశ్య నాయకులు కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ పుష్పలత పెళ్లి రోజు సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆ దంపతులను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆదివారం హెూయ్ స్వగృహంలో వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞపూర్ వాసవి క్లబ్ అధ్యక్షులు జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ అయిత సత్యంనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటారన్నారు. కరోనా క్లిష్ట సమయంలో ఆర్యవైశ్య నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో ముఖ్య భూమిక పోషించారన్నారు. వివిధ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ, పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న అయిత సత్యనారాయణ పుష్ప లత దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి,వారికి చిరు సన్మానం చేయడం జరిగిందన్నారు. అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయం లో విశేష సేవలు అందిస్తూ అన్నదాన కార్యక్రమాలలో ముందు వరుసలో వుండే అయిత సత్యనారాయణ ను అన్నదాన ప్రభు అని బిరుదు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు సిద్ది నవీన్,కైలాస ప్రశాంత్, అత్తెళ్లి నవీన్, గందే రమేష్,రాజు, తదితరులు పాల్గొన్నారు.

నర్సారెడ్డిని విమర్శించే స్థాయి వంటేరుకు లేదు



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజల ప్రేమతో కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యేగా ఎదిగిన నర్సారెడ్డిని భూ కబ్జాదారుడు అవినీతిపరుడు అయిన ప్రతాప్ రెడ్డి విమర్శించడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్ విమర్శించారు. ఆదివారం గజ్వేల్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భూ అక్రమణులు అవినీతి సంపాదన కోసం అధికార పార్టీలో ఉండడం తప్ప ప్రజాసేవ తెలవని నాయకుడు ప్రతాప్ రెడ్డి అని అధికార పార్టీ అండదండలతో రాజీవ్ రహదారి పక్కనే ఉన్న శిఖం భూములు, ఆర్విఎం ఆసుపత్రి వద్ద ప్రభుత్వ భూములు కబ్జా చేసిన ఘనత ప్రతాప్ రెడ్డి దేనని ఆయన అన్నారు. ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన దళితులు పేదల భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వ్యక్తి నువ్వు కాదా అని ఆయన ప్రతాపరెడ్డిని ప్రశ్నించారు. నిజాయితీగా ప్రజాసేవ చేస్తూ ఎమ్మెల్యేగా ఎదిగిన నర్సారెడ్డిని విమర్శించే స్థాయి ప్రతాపరెడ్డికి లేదని విమర్శించారు. ప్రజల ముందు మొసలి కన్నీరు కరుస్తున్న ప్రతాప్ రెడ్డి నీ ఆస్తులు వివరాలు అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజలకు తెలుపుతావా అని నక్క రాములు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు డాక్టర్ వహీద్ గుండు లక్ష్మణ్ శ్రావణ్ కుమార్ శివులు , సురేష్ మల్లారెడ్డి, జాకీర్ , కర్ణాకర్ ,అంజి యాదవ్, జాంగిర్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

వృద్ధులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-సిద్దిపేట



ఇందిరమ్మ కాలనీ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో లార్డ్ నిరాశ్రయుల ఆశ్రమంలో వృద్ధులకు లోహిత్ సాయి హాస్పిటల్ డాక్టర్ అమీరిశెట్టి భాస్కర్ కుమారుడు అవిక్షిత్ సాయి పుట్టినరోజు సందర్భంగా ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు రీజియన్ చైర్మన్ మంకాల శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కుటుంబ సమక్షంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగిందని, ఆశ్రమంలో కేక్ కటింగ్ చేసినట్లు తెలిపారు. డాక్టర్ భాస్కర్ ఉచిత క్యాంపు నిర్వహించి, 30 మంది వృద్ధులకు బీపీ చెక్ అప్, షుగర్ టెస్ట్ చేసి, ఉచితంగా బీపీ, షుగర్ మందులు, బలానికి, మోకాళ్ల నొప్పులకు మందులు ఇచ్చినట్లు తెలిపారు. లార్డ్ ఆశ్రమంలో నివసిస్తున్న వద్ధులకు డాక్టర్ ప్రతి నెల రూ 10వేల చొప్పున ఇస్తానని చెప్పినట్లు తెలిపారు. అవసర సమయంలో అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చిన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కృష్ణమూర్తి, కార్యదర్శి కొత్తూరు బాలరాజ్, కోశాధికారి కూర శివకుమార్, పిఆర్ఓ కాపర్తి శ్రీనివాస్, క్లబ్బు సభ్యులు శ్రీనివాస్, చీకటిమల్ల మనోజ్ కుమార్, తాటిపల్లి మల్లేశం,లక్ష్మీ నారాయణ, లార్డ్ ఆశ్రమం నిర్వాహకురాలు రజిత పాల్గొన్నారు.

ఆరె క్షత్రియ సంక్షేమ సంఘం కార్యవర్గం ఏర్పాటు

నవతెలంగాణ-కొండపాక



కొండపాక మండలం దుద్దెడ ఆరే క్షత్రియ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు గురజాడ బాలాజీ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కందుగుల కరుణాకర్, ఉపాధ్యక్షులుగా బూర్గుల రాజేష్ , బూరుగుల రాజు, ప్రధాన కార్యదర్శిగా కుసుంబ హరికిషన్, సహాయ కార్యదర్శిగా కుసుంబ సతీష్, కోశాధికారిగా బూర్గుల కనకారావు, కార్యవర్గ సభ్యులు కందుల రాజేశ్వరరావు, బూరుగుల బాలయ్య, బూర్గుల వెంకటరమణ, ఇరువాల కాంతారావు , గాజులపాటి రాజు లతో కార్యవర్గం ఏర్పాటయింది. నూతన కార్యవర్గానికి వ్యవస్థాపక అధ్యక్షుడు బాలాజీ అభినందనలు తెలిపారు.

నేడు ఆనందయ్య జాతరోత్సవం..

- ముస్తాబైన శ్రీ సద్గురు సంగమేశ్వ ఆనందయ్య మఠం

నవతెలంగాణ-బెజ్జంకి



ప్రతియేటా హెూలీ పండుగ రోజున మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో ఆనందయ్య జాతరోత్సవం ఘనంగా నిర్వహిస్తారు.ఈ యేటా సోమవారం రోజున నిర్వహించే ఆనందయ్య జాతరోత్సవానికి శ్రీ సద్గురు సంగమేశ్వ ఆనందయ్య మఠం ముస్తాబైంది.మండల పరిధిలోని అయా గ్రామాల భక్తులతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు జాతరోత్సవానికి హజరై ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుంటారు. జాతరోత్సవ ఏర్పాట్లను ఆనందయ్య మఠం అభివృద్ధి కమిటీ సభ్యులు పూర్తి చేశారు.

మధురనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ



నవతెలంగాణ-సంగారెడ్డి

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, 93వ వర్ధంతి సందర్భంగా మధురనగర్ కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ సామల మురళి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం అతిపిన్న వయసులోనే ప్రాణాల ర్పించిన మహోన్నతమైన వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు చిరంజీవి, బాలరాజ్, సుభాష్, రంజిత్, దుర్గ ప్రసాద్, ధీరజ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న చింతా సాయినాథ్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలో మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అంజాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం మత పెద్దలతో కలిసి బీఆర్ఎస్ యువ నాయకుడు చింతా సాయినాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందు సోదర భావాన్ని పెంపొందిస్తుందన్నారు. మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



సీఎంను కలిసిన యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్

నవతెలంగాణ-జోగిపేట

ప్రత్యేక లింగాయత్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిని ఆదివారం హైదరాబాదులోని ఆయన నివాసంలో జోగిపేట పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. గత సీఎంలు లింగాయత్‌లను పట్టించుకో లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ లు ప్రత్యేకంగా కృషి చేస్తున్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పట్టపగలే దొంగతనం

12 తులాల బంగారం, రూ.25 వేలు నగదు చోరీ

నవతెలంగాణ-పటాన్‌చెరు

పట్టపగలే ఇంట్లోకి చొరబడి బంగారం, నగదు దోచుకెళ్లిన ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్‌లో ఆదివారం జరిగింది. క్రైమ్ సీఐ రాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఇస్నాపూర్‌లో గల బొంబాయి కాలనీలో జయ శ్రీ అనే మహిళా నివాసం ఉంటూ.. చిన్నపాటి స్టాప్ దుకాణం నడుపుతున్నది. అయితే జయశ్రీ పిల్లలకి ఆరోగ్యం బాగా లేకపోవడంతో.. ఆసుపత్రికి వెళ్ళగా ఆమె తమ్ముడు రాజు ఇంట్లోనే ఉన్నాడు. ఆదివారం ఉదయం 11.30గంటలకు రాజు టిఫిన్ చేయడం కోసం ఇంటి డోర్‌వేసి బయటకు వెళ్లాడు. అతడు తిరిగి వచ్చే సరికి.. డోర్ తెరిచి బీరువా పగలగొట్టి పది నుంచి 12 తులాల బంగారం, రూ.25 వేల నగదును గుర్తు తెలియని దొంగలు దోచుకెళ్లారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీంను రప్పించి ఘటనకు జరిగిన వివరాలను సేకరిస్తున్నారు. జయశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.



పలువురికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ మాజీ సర్పంచ్ లచ్చవ్వ బాలయ్య అనారోగ్యంతో బాధపడుతూ సంగారెడ్డిలోని సహస్ర ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం ఆసుపత్రికి వెళ్లి మాజీ సర్పంచ్‌ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.



కల్హేర్ మండలంలోని పొమ్యానాయక్ తాండాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాంసింగ్ మరియు రెడ్యా నాయక్ ఇటీవల కరెంట్ షాక్‌కు గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మరో ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నరసింహారెడ్డి, మాజీ సర్పంచులు కిష్టారెడ్డి, గణపతి, నాయకులు లక్ష్మణ్ నాయక్, వెంకట్ నాయక్ తదితరులున్నారు.

టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

టెట్ పరీక్ష ఫీజును తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) పరీక్ష ఫీజును ప్రభుత్వం రూ.1000గా నిర్ణయించిందని.. కానీ పేద విద్యార్థులకు ఈ ఫీజు భారంగా మారుతుంది కాబట్టి.. ఫీజును తగ్గించాలన్నారు. 2011 నుంచి 2021 వరకు టెట్ పరీక్ష ఫీజు రూ.200మాత్రమే ఉండగా.. 2022లో రూ.300, 2023లో రూ.400కు పెంచారన్నారు. కానీ 2024లో ఈ ఫీజును ఏకంగా రూ.1000కు పెంచారని.. ఇది దుర్మాగపు చర్య అని అన్నారు. తక్షణమే టెట్ ఫీజులను తగ్గించి పాత ఫీజులను కొనసాగింపు చేయాలన్నారు. పేద విద్యార్థులు అనేక కష్టనష్టాలను భరిస్తూ కొచింగ్ తీసుకుని టెట్ కోసం ప్రిపేరవుతున్నా రన్నారు. అలాంటి వారికి ఆన్‌లైన్ పరీక్ష పేరుతో ఒకేసారి రూ.1000 పెంచడమంటే అనేకమంది అర్హులకు ఆర్థిక భారం పెంచడమే అన్నారు. పెంచిన ఫీజు ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకుని ఫీజును తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



సమస్యల వలయంలో డిడ్గి

నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని డిడ్గి గ్రామ ప్రజలు సమస్యల వలయంలో సతమతమవుతున్నారు. గ్రామంలోని ఓల్డ్ ఎస్సీ వార్డులో నెలరోజుల క్రితం మంచినీటి చేతిపంపు చెడిపోయింది. ఇప్పటివరకు మరమ్మతులు చేయకపోవడంతో.. ప్రజలు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. వీధి దీపాలు చెడి పోయి.. విద్యుత్ వృథా అవుతున్నా పట్టించుకునే నాథుడే లేడని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించాలని కార్యదర్శికి విజ్ఞప్తి చేస్తే నిధుల కొరత చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఒక వైపు ప్రభుత్వం నీటి సమస్య ఉండొద్దని నిధులు ఖర్చు చేయమని చెబుతున్నా.. తమకు మాత్రం దాహార్తి తీర్చే చర్యలు చేపట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధిలో.. వసతులు కరువు



- ఎండకు మాడిపోతున్న కూలీలు
- మంచినీళ్లు కూడా ఇంటి దగ్గరి నుంచే తీసుకెళ్తున్న వైనం
- అన్ని వసతులు కల్పించాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

నవతెలంగాణ-కంగ్టి

మండల కేంద్రమైన కంగ్టితో పాటు బోర్గి, దెగుల్వాడి, నాగూర్, తడ్కల్, చప్టా కే, బాబుల్గమ్ గ్రామాలతో పాటు పలు తాండాల్లో గత మూడు వారాలుగా ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. అయితే కొన్ని రోజులుగా ఉష్ణోగ్రత విపరీతంగా పెరిగి ఎండలు దంచికొడుతున్నాయి. దాంతో ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దానికి తోడు పనిప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ఎండకు మాడుతూనే పనులు చేయాల్సిన దుస్థితి నెలకొన్నది. కనీసం నీడ పట్టాలు (టెంట్లు), మంచి నీళ్ల, ఫస్ట్‌ఎయిడ్స్ కిట్లు కూడా అందుబాటులో లేకపోవడం గమనార్హం.



కంగ్టి మండలంలో మొత్తం 7600 జాబ్ కార్డులు ఉండగా.. ప్రస్తుతం 3700ల మంది కూలీలు పనిచేస్తున్నట్టు అధికారులు చెపుతున్నారు. కాగా పని ప్రదేశంలో నీడను ఏర్పాటు చేసుకోవడానికి పట్టాలు, టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో వాటి అమలు జరగడం లేదు. 2016లో ఉపాధి కూలీలకు నీడకోసం పట్టలు, పంపిణి చేసినా.. ప్రస్తుతం ఆ చర్యలేమీ తీసకోవట్లేదు. పని ప్రదేశంలో నీళ్ల కూడా లేకపోవడంతో.. కూలీలే తమ ఇంటి నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. అవి సరికపోక పోవడంతో దాహార్తిని కూడా దిగమింగి పనులు చేస్తున్నారు. అక్కడక్కడ ఉన్న చెట్ల నీడకింద సేదతీరుతున్నారు. పని ప్రదేశాలను అధికారులు సందర్శించినప్పుడు వారు కూడా చెట్ల కిందనే నిలబడుతున్నారు తప్పా.. టెంట్లు వేయించే ప్రయత్నం చేయడం లేదని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనిప్రదేశంలో అన్ని వసతులు కల్పించాలని కూలీలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీఓను సంప్రదించడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

ఏపీఓ, నర్సింలును వివరణ కోరగా.. గతంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశంలో అన్ని వసతులు ఉండేవి. గత కొన్ని రోజులుగా ప్రభుత్వం ఎలాంటి వసతులు కల్పించడం లేదు. వచ్చేనెల(ఏప్రిల్) నుంచి గ్రామపంచాయతీకి ఇద్దరు కూలీలను త్రాగు నీటి కోసం కేటాయిస్తామన్నారు.

కూలీలకు అన్ని వసతులు కల్పించాలి



ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రతీ గ్రామంలో పనిప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్నివసతులు కల్పించాలి. ఈదిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేని యెడల కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం.

-అతిమెల మాణిక్యం,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

రంజాన్‌లో 'ఖర్జూర' ప్రత్యేకం



- ఉపవాసమేదైనా ఖర్జూరాతోనే విరమణ
- ముస్లింలకు ప్రత్యేక ఫలంగా ప్రఖ్యాతి

నవతెలంగాణ-జహీరాబాద్

పండుగలు ఏవైనా.. ఉపవాసాలు ఎవరున్నా.. ఇఫ్తర్ పార్టీలు ఎవరిచ్చినా.. పేద, ధనిక తేడా లేకుండా ప్రతీ ఒక్కరూ ఉపావాస విరమణకు ఉపయోగించే ఫలం ఖర్జూరం. ఉపవాసం ఉండేవారు తినే పండుగా ఖర్జూర ప్రఖ్యాతి గాంచింది. ముస్లిం సోదరులకు ప్రత్యేక ఫలంగా పేరొందింది. రంజాన్ మాసం ప్రారంభమైందంటే చాలు.. ఎక్కడ చూసినా ఖర్జూరా విక్రయాలు కనిపిస్తుంటాయి. మహ్మద్ ప్రవక్తకు ఇష్టమైన ఫలంగా ఖర్జూరాను భావిస్తుంటారు. అందుకే ముస్లింలు ఖర్జూరాతోనే ఉపవాస దీక్షను విరమిస్తుంటారు.

ముస్లింల పవిత్ర ఫలంగా ప్రఖ్యాతి..

రంజాన్ మాసం వచ్చిందంటే చాలు.. పరిపుష్టికరమైనా ఖర్జూరాతో ముస్లింల ఉపవాస దీక్ష పూర్తవుతుంది. మహ్మద్ ప్రవక్తకు ఇది ఎంతో ఇష్టామైన ఆహారంగా ఖురాన్‌లో పేర్కొన్నట్టు పలువురు చెబుతుంటారు. అంతేకాకుండా ఆయన ఇంటి నిర్మాణానికి సైతం ఖర్జూరా కలపతోనే నిర్మాణం చేపట్టినట్టు ఈ గ్రంథం చెబుతున్నదట. పవిత్ర మదినాలోని మసీద్ నిర్మాణానికి సైతం ఖర్జూరా కలపను వాడినట్టు తెలుస్తోంది. అందుచేతనే ఖర్జూర చెట్లకు, పండ్లకు అంతటి ప్రాధాన్యత లభించింది. అంతే కాకుండా శాస్త్రీయబద్దంగా ఖర్జూరాను తినగానే కావాల్సిన శక్తి లభిస్తోందని నిపుణులు చెబుతున్నారు.

మానవాళికి తెలిసిన తొలి వృక్షం..

మానవాళికి తెలిసిన తొలి వృక్షం ఖర్జూరా అని చరిత్రను బట్టి తెలుస్తున్నది. ఉత్తర ఆఫ్రికా, ఆగ్నేయా ఆసియాలో ఎడారుల్లోని ఒయాసిస్సు ప్రాంతాలే దాని స్వస్థలం. పర్షియన్ గల్ఫ్‌లో పుట్టిన ఈ చెట్టును క్రీస్తుకు పూర్వం సుమేరియన్‌లు తొలిసారిగా పెంచారని, ఆ తర్వాత బాబిలోనియాన్లు, అస్సిరియాన్‌లు, ఈజీప్షియన్లు పెంచి పోషించినట్టు చరిత్ర చెబుతున్నది. అరబ్బుల ద్వారా ఉత్తర ఆఫ్రికా నుంచి స్పెయిన్, క్యాలిఫోర్నియాకు దాని శాఖలు విస్తరించినట్టు తెలుస్తోంది. అందుకే యూదులు, ముస్లింలు, క్రైస్తవులు ఈ చెట్టును ఎంతో గౌరవిస్తారు. శాంతికి, న్యాయానికి, రవాణాకి సంకేతంగా ఖర్జూరాన్ని సుమేరియన్లు భావించేవారు. ఈ చెట్టును కేవలం పండ్ల కోసమే కాకుండా నీడ, పశువుల మేత, కలప, ఆముదాల తయారీకోసం సుమేరియన్లు వాడినట్టు చరిత్ర ద్వరా తెలుస్తుది.

ఖర్జూరం సాగు..

ఒకప్పుడు ఖర్జూరాన్ని అత్యధికంగా సాగు చేసిన దేశం ఇరాక్. ప్రపంచ వ్యాప్తంగా 80 శాతం ఖర్జూరాల్ని పెంచిన దేశంకుడా అదే. అందుకే అక్కడి నాణ్యలు, స్టాంపులు, బిల్లలపై కూడా కర్జూపు చెట్లు దర్శనమిస్తాయి. సౌదీ అరేబియా, యొరాకోల్లోకుడా దీన్ని ముఖ్యమైనా సాంప్రదాయ పంటగానే సాగు చేస్తారు. ఉత్తర ఆఫ్రికా దేశాలైనా లిబియా, టనిశీయా, అల్జిరియా దేశాలలోకుడా ఈ పంటను ప్రదానంగా పండిస్తారు. అక్కడి కరెన్సీపై చెట్ల గుర్తులను ముద్రిస్తారు. ఆస్ట్రేలియాలోని అలీస్‌స్ప్రింగ్‌తో పాటు పచ్చిమ చైనా, పశ్చిమ భారతం, ధక్షిణ పాకిస్తాన్‌లలో కూడా వాటిని విరివిగా పెంచడం విశేషం. ప్రస్తుతం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా ఏటా 11 లక్షల టన్నుల ఖర్జూరాన్ని ఈజిప్టు ఉత్పత్తి చేస్తున్నది. సహారా వాసులు ముడింట రెండొంతుల ఆదాయాన్ని ఈ పంట నుంచే పొందుతున్నారు.



రకాలు..

పండ్లలోని తేమను బట్టి ఖర్జూరాల్ని మెత్తనివి, కాస్తా ఎండినవి, పూర్తిగా ఎండినవి అని మూడు రకాలుగా విభజించారు. మొదటి రకంలో తేమ ఎక్కువ, రెండో రకంలో తీపి, తేమ ఎక్కువ.. మూడోరకంలో తేమ తక్కువగా ఉండి తీపి ఎక్కువగా ఉంటాయి. రంగులతో పాటు రుచుల్లో కుడా ఎన్నో రకాలుగా ఉంటాయి. ప్రపంచ వ్యాప్తంగా అనేకచోట్లా ఇవి పండుతున్నా కొలరాడో నదీ తీరాన బార్డ వ్యాలిలోని పామ్‌స్ప్రింగ్స్‌లో పండే మెడ్‌జుల్ రకానికి ప్రత్యేకమైన స్థానం ఉన్నది. ముదురురంగులో నున్నగా ఉండే ఈ ఖర్జూరాల్నే కింగ్ అఫ్ హానీబాల్ అని కూడా అంటారు.

ఖర్జురతో వైద్యం..

పెద్ద పేగులోని సమస్యల నివారణకు ఈ పండులోని టానిన్ చక్కగా ఉపయోగ పడుంతుంది. గొంతునొప్పి, మంట, జలుబు, శ్లేష్మంలాంటి వాటికి ఈ పండు గుజ్జు లేదా సిరఫ్ మంచి మందు. డయేరియా, మూత్రాశయం సమస్యలు నివారించేందుకు కాండం నుంచి తీసిన జిగురును వాడుతారు. చెట్టు వేళ్లను నూరి పెట్టుకుంటే పంటినొప్పి తగ్గుతుంది.

ఉపయోగాలు ఎన్నో....

కర్జూరం పండుగానే కాక చెట్టుగా కూడా అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. లేత ఆకుల్ని కురగా వండుకుంటారు. ఉత్తర ఆఫ్రికాలో ఆకుల్ని పూరి కప్పులుగా వాడుతుంటారు. తాట ఆకుల మాదిరిగానే చాపలు, తడికెలు, బుట్టలు, విసన కర్రలను, ఎండుటాకులతో చీపుర్లు, వంట చెరుకుగాను తయారుచేసేందుకు వినియోగిస్తారు. ఆకుల్లోని పీచుతో తాళ్లు, టోపిలు, నేతబట్టలు వంటివి అల్లుతారు. కరువు సమయాల్లో వీటి విత్తనాల్ని పొడిచేసి గోధుమ పిండిలో కలిపి రొట్టెలు చేపుకుని తింటారు. నానబెట్టి పగుల గొట్టిన విత్తనాలు పశువులకు మేతగా వాడుతారు. సబ్బులు సౌందర్య సామగ్రి తయారీలో పొడిని ఉపయోగిస్తారు. అక్జాఇక్ అమ్లానికి ఈ విత్తులే మంచి వనరులు. కాఫీ బీన్స్ మాదిరిగా వీటిని కాఫీ పోడిలో కలుపుతారు. కర్జూర ఫలాలే కాదు పుష్పాలు రుచికరమైనవే. అందుకే ఆయా దేశాల మార్కెట్‌లలో వాటిని ప్రత్యేకంగా విక్రయిస్తారు.



నేటి బాలలే రేపటి పౌరులు..

నవతెలంగాణ-జహీరాబాద్

నేటి బాలలే రేపటి పౌరులు అని.. వారి హక్కులను గుర్తిస్తూ వారి మనసులకు గాయం కలగకుండా విద్యాబుద్ధులు నేర్పించాలనే లక్ష్యంతో ఆర్ఎల్ఆర్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసినట్టు ఆ విద్యా సంస్థల చైర్మెన్ ఆర్.లక్ష్మారెడ్డి అన్నారు. స్థానిక పాఠశాల ఆవరణలో ఆదివారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లక్ష్మారెడ్డి పాల్గొని మాట్లాడారు. తమ విద్యా సంస్థలో చిన్నారుల అభిప్రాయాలను గ్రహించి.. వారు ఏ విధానానికైతే నచ్చుతారో ఆ విధానంతో విద్యాబుద్ధులను నేర్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. దాంతోనే తమ పాఠశాలలో విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించగలుగుతున్నారన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రుల సహాయ సహకారాలు కూడా విద్యార్థుల భవిష్యత్తును మల్చేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల ఏం కావాలనుకుంటున్నారో తెల్సుకుని.. అందుకు తగ్గట్టుగా వారిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ కవితా రెడ్డి, అధ్యాపకులు శ్రీదేవి శ్రీదేవి, రాధిక, మహిమూన్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని వెంచర్లపై చర్యలు తీసుకోవాలి

- డీటీసీపీ పర్మిషన్ లేకుండానే అడ్డగోలుగా నిర్మాణాలు
- కాలువలు కబ్జా అవుతున్నా పట్టించుకోని అధికారులు
- అక్రమ వెంచర్ యజమానులపై చర్యలు తీసుకొని నిర్మాణాలను కూల్చేయాలి
- సీపీఐ(ఎం)జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు

నవతెలంగాణ-కొండాపూర్

అనుమతులు లేకుండా వెలుస్తున్న వెంచర్లపై చర్యలు తీసుకోవాలని, కాలువలను, అసైన్డ్ భూములను కబ్జా చేసిన వెంచర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని.. అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను కూల్చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎం.నర్సిములు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొండాపూర్ మండలంలోని మన్సాన్‌పల్లి గ్రామ శివారులో గల 187, 188, 189 సర్వే నెంబర్లలో 27 ఎకరాల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసి ఎలాంటి పర్మిషన్లు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. వాటిని సంబంధిత అధికారులు వెంటనే కూల్చే చర్యలు తీసుకో వాలన్నారు. అలాగే పక్కనే ఉన్న ఇరిగేషన్ కాలువలను ఈ వెంచర్ యాజమాన్యం కబ్జా చేసి మట్టితో నింపారని.. ఇరిగేషన్ యాజమాన్యం చర్యలు తీసుకుని కాలువల మరమ్మతులు చేపట్టాలన్నారు. వందల ట్రిప్పుల ఎర్రమట్టిని గుట్టల నుంచి తొలిచి వెంచర్లల్లో రోడ్లకు ఉపయోగించుకోవడం కోసం పెద్ద ఎత్తున కుప్పలు వేశారని.. మైగ్రేషన్ అధికారులు వెంచర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇలా అక్రమంగా వెంచర్లు వెలుస్తున్నా.. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తున్నా రెవెన్యూ యంత్రాంగం, ఇరిగేషన్, మైగ్రేషన్ అధి కారులు ఎందుకు చూస్తూ ఊరుకుంటున్నారని ప్రశ్నించారు. మునిదేవునిపల్లి గ్రామంలోని 92 సర్వే నెంబర్ నుంచి ఎర్రమట్టిని తరలించి వెంచర్లలో రోడ్ల కోసం ఉపయో గిస్తున్నారని అది వెంటనే నిలిపేయాలన్నారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కె.రాజయ్య మాట్లాడుతూ.. కొండాపూర్ మండలంలో అనేక గ్రామాల్లో అనుమతులు లేకుండా వెంచర్ల నిర్మాణం జరుగుతుందని.. వాటికి అడ్డుకట్ట వేయాలన్నారు. మనసాన్పల్లి గ్రామంతో పాటు సిహెచ్ కోనాపూర్ గ్రా మంలో 180 సర్వే నెంబర్‌లో ప్రభుత్వ భూమి గుండా 1000 మీటర్ల వరకు సీసీ రోడ్లు అసైన్డ్ భూముల్లో నిర్మించా రని.. వారిపై ప్రభుత్వం చర్య తీసుకోవాలన్నారు. లేనియెడల ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.





పంట పొలాలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారులు

నవతెలంగాణ-నిజాంపేట



గతవారం కురిసిన వడగండ్ల ప్రభావం వల్ల ప్రభావితమైన వరి మొక్కజొన్న క్షేత్రాలను జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ పరిశీలించారు. ఆదివారం మండలంలోని అన్నీ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట నష్ట వివరాలను సేకరిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతు వారిగా పంట నష్ట వివరాల సేకరణ కోసం 15 మంది వ్యవసాయ విస్తరణాధికారులు సర్వే చేసి పంట నష్ట వివరాలను సేకరిస్తున్నారన్నారు. వీటి వివరాలనూ ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో సతీష్, వ్యవసాయ విస్తీర్ణాధికారులు రైతులు పాల్గొన్నారు.

హెూలీ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే రోహిత్ రావు



నవతెలంగాణ-నిజాంపేట

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ పప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. వడగండ్ల వానతో నష్టపోయిన రైతులకు చింతించవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు భరోసా కల్పించారు. మండలంలోని గ్రామాల ప్రజలు హెూలీ పండుగను సంతోషంగా చేసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా రంగులతో సంబరాలు చేసుకోవాలన్నారు.

గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ సిఎస్ఐ చర్చిలో భక్తులకు ఆదివారం గ్రేస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాస్టర్‌లు సందీప్ కుమార్, సురేష్, కృష్ణ, దేవదాస్, లక్ష్మణ్ గ్రేస్ ఫౌండేషన్ సభ్యులు కిరణ్, సాగర్ తదితరులు ఉన్నారు.

ఆత్మ రక్షణ కోసం కరాటే చాలా ముఖ్యం

ఎంపీటీసి లతా వెంకట్‌గౌడ్



నవతెలంగాణ-మనోహరాబాద్

ఆత్మరక్ష కోసం కరాటే చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరు విద్యార్థి దశనుండే కరాటేలో ప్రావీణ్యాన్ని సాధించాలని మనోహరాబాద్ ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్ సూచించారు. ఆదివారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని పాఠశాల ఆవరణలో కుంగ్ ఫూ కరాటేలో ప్రావీణ్యం పొందిన విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు. ఈ కరాటే పోటీల్లో చేగుంట, ములుగు మండలం శ్రీరాంపూర్, గుమ్మడిదల మండలం కానుకుంట, మనోహరాబాద్, దండుపల్లి గ్రామాల నుంచి సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొని కరాటేలో ప్రావీణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీటీసి పొట్టొల్ల లత వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చిన్న తనం నుండే కరాటేలో పట్టును సాధించాలన్నారు. ఆత్మరక్షణ కోసం కరాటే చాలా ముఖ్యమని ఆయన సూచించారు. అనంతరం కరాటేలో ప్రావీణ్య ం ప్రదర్శించిన విద్యార్థులకు బెల్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫూ మాస్టర్లు సంజీవ, ప్రవీణ్, శ్రీకాంత్, ప్రభాకర్‌లతో పాటు గ్రామ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పండుగలు చేసుకోవాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

ప్రజలందరూ పండుగలను ప్రశాంత వాతావరణంలో చేసుకోవాలని అల్లాదుర్గం సి ఐ రేణుక రెడ్డి అన్నారు. ఆదివారం పెద్ద శంకరంపేటలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన పీస్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. హెూలీ, రంజాన్ మాసం ఉగాది పండుగ సందర్భంగా ప్రతి పండుగను అందరూ కలిసిమెలిసి నిర్వహించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై శంకర్. ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఎంపిటిసి వీణ సుభాష్ గౌడ్. గ్రామ పెద్దలు అలుగుల సత్యనారాయణ మురళి పంతులు ఆర్యన్ సంతోష్ కుమార్ పున్నయ్య లక్ష్మణ్ గాండ్ల సంగమేశ్వర్ మాణిక్యం హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

హెూలీ పండుగ సందర్భంగా రంగోలి



నవతెలంగాణ -వెల్దుర్తి

హెూలీ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆదివారం మూడు గంటల నుంచి కాముని దహనం చేశారు ఉదయం చిన్న పెద్ద తేడా లేకుండా రంగోలి ఆటలాడి సంబరాలు చేసుకున్నారు. సాయంత్రం హనుమాన్ చౌరస్తా వద్ద తాడు కట్టి కాకతీయుల కాలం నాటి రాక్షసులకు దేవతలకు జరిగిన తాడు యుద్ధం గుర్తుకు చేస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా కోలాటాల మధ్య సంబరాలు నిర్వహించుకున్నారు. పిండివంటలతో ఇంటిల్లి పాదులు సుఖసంతోషాలతో ఆహ్లాదమైన వాతావరణంలో గడిపారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు

కూచారంలో నిరుద్యోగ యువతీ యువకుల నుంచి దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-మనోహరాబాద్



అపెక్స్ ఎస్డీజి, చౌక్ ప్లాట్ ఫాం, మర్రి లక్ష్మా రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో కూచారం గ్రామంలో నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పన, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. దాదాపు 100 మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధిపై పలు సూచనలు చేసి, వారికి సరైన ఉద్యోగాలకు సంబంధించి అప్లికేషన్లు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ జాబ్ ఫెయిర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పదవ తరగతి, ఇంటర్ చదివిన యువతకు వారి అర్హతలను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. యువతకు స్కిల్ ట్రెనింగ్ తీసుకుంటే ఇంకా ఎక్కువ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, ఆ శిక్షణకు సంబంధించి పూర్తి వివరాలు తెలియజేయడం జరిగిందని నాయిని ఉదయ్ రంజన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో చౌక్ ప్లాట్ ఫాం ఫౌండర్ అభిషేక్ గుప్తా, అపెక్స్ ఎస్డీజి ఫౌండర్ మెంబర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుధీర్ కుమార్, నేచర్ ఐకాన్ యువత, ఎంఎల్ఆర్ఐటీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రామాయిపల్లి వద్ద ఒకవైపు పూర్తయిన స్టీల్ బ్రిడ్జి పనులు

ఒక వైపు బ్రిడ్జి ప్రారంభం

వాహనదారులకు తప్పిన తిప్పలు

నవతెలంగాణ-మనోహరాబాద్





గత ఆరు సంవత్సరాల క్రితం ప్రారంభమైన స్టీల్ బ్రిడ్జి పనులు పూర్తయి ప్రారంభమవడంతో హైవేపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ దారిలో వెళ్లాలంటే వర్షం పడిందంటే చాలు వాహనాలు వెళ్లలేని పరిస్థితితో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే వారు. అలాంటి రహదారిపై బ్రిడ్జి నిర్మాణం పూర్తయి వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. దాంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి వరకు రైలు మార్గాన్ని చేపట్టింది. దాంతో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి రైల్వే మార్గాన్ని ఏర్పాటు చేయడానికి అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైల్వే లైన్ నిర్మించేందుకు వంద కోట్ల నిధులను కేటాయించారు. దాంతో గత 2018 ఆగష్టు 29న రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావ్, మాజీ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిలు భూమి చేశారు. అప్పటి నుంచి ప్రారంభమైన పనులు కాస్త ఆలస్యమై ఆరు సంవత్సరాలు పట్టింది. దాంతో కొద్దిపాటి వర్షం పడిందంటే చాలు వాహనాలు నిలిచిపోయే పరిస్థితి నెలకొనేది. మనోహరాబాద్ కొత్తపల్లి వరకు రైల్వే లైన్ నిర్మాణం కోసం మండంలోని రామాయిపల్లి వద్ద స్టీల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. బ్రిడ్జి నిర్మాణం అయ్యే వరకు నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాల రాకపోకల కోసం ఆర్‌వోబిని ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి స్టీల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండడంతో ఆర్‌వోబిలో నుండే వాహనాల రాకపోకలు జరుగుతున్నాయి. దాంతో కొద్దిపాటి వర్షం పడిందంటే చాలు ఆర్‌వోబిలో వర్ష నీరు నిలిచిపోయి కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడేవారు. ఆర్‌వోబిలో నిలిచిన నీటిని తోడేందుకు అనేక ఇబ్బందులు పడేవారు. ఈ మార్గం గుండా వెళ్లే వాహనదారులు ముందుగానే మార్గం గురించి తెలుసుకుని వెళ్లే పరిస్థితి ఉండేది. అలాంటి తీవ్ర ఇబ్బందులు పడే మార్గం ఇప్పుడు వాహనదారులకు ఇబ్బందులను తీర్చింది. రామాయిపల్లి వద్ద ఏర్పాటు చేసిన బ్రిడ్జి పనులు పూర్తి అయి వాహనాల రాకపోకలను కొనసాగుతుండడంతో వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రామాయిపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్న 44 మీటర్ల పొడవున ఆరు లైన్ల రోడ్డుగా నిర్మాణం చేపట్టారు. కాగా స్టీల్ బ్రిడ్జి పనులు ఒకవైపు మాత్రమే పూర్తయి వాహనాల రాకపోకలు కొనసాగుతున్నాయి. దీంతో జాతీయ రహదారి 44పై నెలకొన్న ఇబ్బందులు పూర్తి స్థాయిలో తీరాయనే చెప్పవచ్చు. మరో వైపు పనులు ఇంకా కొనసాగుతున్నటికి పూర్తయిన రహాది గుండా వాహానాలు వెల్లడానికి ఎలా4ంటి ఇబ్బందులు లేకపోవడంతో జాతీయ రహదారిపై వాహనాల ఇబ్బందులు తొలగిపోయినట్టయింది.

మెదక్ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా

బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

నవ తెలంగాణ-హవెలిఘనపూర్



మెదక్ నియోజకవర్గ ప్రజల కష్టాల్లో అండగా ఉంటానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సర్దన, శాలిపేట గ్రామాలలో ఆయన పర్యటించారు. సర్దన గ్రామంలో ఇటీవల పూరి గుడిసె దగ్ధమైన కాశ బోయిన లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం శాలిపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పోశెట్టి, వినోద్ అక్క ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ గ్రామానికి చెందిన బాధిత కుటుంబాన్ని మైనంపల్లి హనుమంతరావు పరామర్శించి వారికి మొదటి ఫేసులో ఇందిరమ్మ ఇల్లు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. సాలిపేట గ్రామానికి చెందిన తల్లి లేని పిల్లలకు వారికి ఉన్నత చదువుకునేందుకు మంచి పాఠశాలలో వేస్తానని పిల్లల పేరు పైన ఫిక్స్ డిపాజిట్ డబ్బులు చేసి కుటుంబాన్ని ఆదుకుంటా నని మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనంపల్లి హనుమంతరావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిషన్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్కర్స్ శ్రీనివాస్, మాజీ సర్పంచులు సుభాష్, ఒంటరి రాజేందర్ రెడ్డి, అక్బర్, యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, పరశురామ్ గౌడ్, లక్ష్మారెడ్డి, సంజీవులు, రామచంద్రరావు ,రమేష్, రాములు, యాద గౌడ్ గడ్డం మహేష్, లెంక రాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేకికి ఎంపీ టికెట్టా?

జిల్లా కాంగ్రెస్ నాయకులు చంద్రం కృష్ణా గౌడ్

నవ తెలంగాణ-కౌడిపల్లి



జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పుడు రైతులు వరి పంట వేయొద్దని అర్డర్ వేసి, మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసిన రైతు వ్యతి రేకికి మెదక్ ఎంపీ టికెట్ ఎలా ఇస్తారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రం కృష్ణా గౌడ్ మండిపడ్డారు. ఆదివారం మండల కేంద్రమైన కౌడిపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగి ఉన్న మెదక్ జిల్లాకు ఉద్యమ చరిత్ర గల నాయకులను వదిలి రైతు వ్యతిరేకి అయిన ఎమ్మెల్సీ వెంకట్ రామ్ రెడ్డికి మెదక్ ఎంపీ టికెట్ ఎలా ఇస్తారన్నారు. కలెక్టర్‌గా విధులు నిర్వహించిన హయాంలో రైతుల జీవితాలతో చెలగాటమాడి మల్లన్న సాగర్ భూ నిర్వాసితులకు తీవ్ర అన్యాయం చేసిన వ్యక్తికి బిఆర్ఎస్ పార్టీ టికెట్ కట్టబెట్టడం సరికాదన్నారు ఇది తెలంగాణ ఉద్యమకారులను అవమానించే విధంగా ఉందన్నారు వందరోజుల కాంగ్రెస్ పాలనలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేకూరిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో తెలంగాణలో అభివృద్ధిలో నవశకం మొదలైందన్నారు ప్రజాపాలన ద్వారా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మరింత చేరువైందన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక

నవతెలంగాణ-చేగుంట : చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామంలో ఏప్రిల్ ఒకటవ తేదీన జరిగే వనదుర్గ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి మల్కాజ్‌గిరి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు విగ్రహ ప్రతిష్ఠకు హాజరుకావాలని ఆహ్వాన పత్రికను రెడ్డిపల్లి పిఎసిఎస్ చైర్మన్ మేకల పరమేష్, ఎంపీటీసీ గాండ్ల లత నందం, పిఎసిఎస్ మాజీ చైర్మన్ తాడెం వెంగళరావులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల మోహన్, శ్రీరామ్, శివయ్య, బిక్షపతి, సాబేర్, తదితరులు పాల్గొన్నారు.

యూసపేటలో ఘనంగా జాతర బండ్ల ఊరేగింపు

బండ్ల ఊరేగింపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ -పాపన్నపేట



మండల పరిధిలోని యూసుపేటలో ఘనంగా జాతర బండ్ల ఊరేగింపు కనుల పండుగగా జరిగింది. ఆదివారం హెూలీ పండుగను పురస్కరించుకుని గ్రామ బస్టాండ్ సమీపంలో పురాతనమైన రావి చెట్టు కింద ఉన్న అనంతపద్మనాభ స్వామికి గ్రామస్తులు జాతర బండ్లు ఊరేగింపు చేపట్టారు. ఈ బండ్ల ఊరేగింపులో మొదటి బండి పట్లోళ్ల వారిది కాగా మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి టెంకాయ కొట్టి బండ్ల ఊరేగింపు ప్రారంభించారు. పట్లోళ్ల (మాలిస్ పటెలు వారి)బండి అనంతరం పోలీస్ పటేల్, కరణం, రెడ్డిగారిలు, ఆరేపల్లి బండి, దాయర వారి , బొల, రోడ్డ బండ్లను అనుసరిస్తూ వివిధ కులస్తులు, 18 పని బాటల వారి బండ్లు ఊరేగింపులు పాల్గొన్నాయి. జాతర బండ్లు ఊరేగింపు సమయంలో యువకుల నృత్యాలు, డప్పు చప్పులు, పోతురాజుల విన్యాసుల మధ్య బండ్ల ఊరేగింపు జరిగింది. ఈ జాతరలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అనంత పద్మ స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం బండ్ల ఊరేగింపును తిలకించారు. వచ్చిన భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా స్థానిక నాయకుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏడుపాయల ఆలయ మాజీ చైర్మన్ బాలకృష్ణ రెడ్డి విక్రమ్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన విద్యా విధాన చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ రవి

నవతెలంగాణ -గజ్వేల్





గజ్వేల్ పట్టణం ఎడ్యుకేషన్ హబ్‌లో 15వ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటి కొండ రవి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారం గాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. నూతన విద్యా విధానం 2020 తీసుకువచ్చి పేద మధ్య తరగతి వాళ్ళకి విద్యను దూరం చేసే ధోరణిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ శాస్త్రీయ విద్యా విధానం కావాలని చెప్తుంది కానీ దీనికి పూర్తి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో మూఢనమ్మకాల పేరుతో అశాస్త్రమైన విద్యను పాఠ్య పుస్తకాల్లో ప్రచురింపజేస్తున్నారన్నారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంటుందని చెప్తారు కానీ ఆ తరగతి గదుల్లోనే మూఢనమ్మకాలు అసత్యమైన విద్య నేర్చుకున్న విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానంగా ఎలా ఆలోచించగలుగుతారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అధికార కోసం ఎంతటికైనా దిగజారుతుందని ఎద్దేవ చేశారు. దేశం స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భగత్ సింగ్ లాంటి పోరాట యోధుల చరిత్రను పాఠ్యపుస్తకాల్లో రద్దు చేస్తున్న పరిస్థితి కనబడుతోందన్నారు. ఈ నూతన విద్యా విధానాన్ని వారికి అనుగుణంగా మార్చుకొని పాఠ్యపుస్తకాల్లో తమ మనువాద భావజాలాలను నూరిపోసే విధంగా పుస్తకాల ప్రచారం జరుగుతున్నాయన్నారు. ప్రమాదకరమైన న్యూ ఎడ్యుకేషన్ పాలసీ రద్దుకై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు రెడ్డమైన అరవింద్ మాట్లాడుతూ శాస్త్రీయతను విద్యార్థి సంఘాలు ఐక్య పోరాటాలు చేసి శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలుకోసం బలమైన పోరాటాలు చేయాలన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి తరానికి ఉందని గుర్తు చేశారు. ప్రతి ఒక్క విద్యార్థి శాస్త్రీయంగా ఆలోచించి దేశ భవిష్యత్తును కాపాడాలన్నారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ ఎస్ఎఫ్ఐ నాయకులు వేముల ప్రవీణ్, ప్రణయ్, సందీప్, ప్రవీణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలి

జీడిపల్లిలో ఏడవ వారం స్వచ్ఛభారత్

నవతెలంగాణ-మనోహరాబాద్



పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్‌ను ప్రతి ఒక్కరు నిషేధించాలని గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడంలో ప్రజలంతా అవగాహనతో ఉండాలని గ్రామ యువకులు పేర్కొన్నారు. తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామంలో చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకున్న మనోహరాబాద్ మండలంలోని కూచారం గ్రామంలో నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు గత 310వ వారాలు పాటు చేపడుతున్నారు. కాగా కూచారంను ఆదర్శంగా తీసుకున్న జీడిపల్లి గ్రామ యువత గత ఏడు వారాలుగా గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమాలను చేపడుతూ మండలంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆదివారం జీడిపల్లి గ్రామంలో యువత స్వచ్ఛభారత్‌లో భాగంగా వ్యాపారులకు ప్లాస్టిక్ కవర్లను ప్రజలకు ఇవ్వవద్దని, పర్యావరణానికి విఘాతం కలిగించే ప్లాస్టిక్‌ను ఎవరు వాడవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు జూట్ బ్యాగులను వాడాలని, ప్లాస్టిక్‌పై ప్రతి ఒక్కరు అవగాహనతో ఉండాలని త్వరలోనే గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రజలంతా కలిసి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు పాల్గొన్నారు.

ఘనంగా మట్టల ఆదివారం

కిటకిటలాడిన ప్రఖ్యాతిగాంచిన మెదక్ చర్చి

నవతెలంగాణ - మెదక్



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ సీఎస్ఐ చర్చిలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. సీఎస్ఐ మినిస్టీరియల్ బోర్డు కన్వీనర్ రెవరెండ్ విల్సన్ భక్తులనుద్దేశించి దైవ సందేశాన్ని అందించారు. మెదక్‌తో పాటు ఇతర జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొనడంతో చర్చి కిటకిటలాడింది. మత గురువులు శిలువతో, భక్తులు మట్టలతో



ఆరాధన గీతాలు ఆలపిస్తూ చర్చి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారాన్ని పరిశుద్ధ వారంగా పరిగణించి మట్టలతో భక్తులు స్తుతి ఆరాధన చేస్తూ ఏసును గణపరిచారు. ప్రార్థనల్లో చర్చి పాస్టర్లు డేవిడ్, జైపాల్, శ్రీనివాస్, సువర్ణ, సీఎస్ఐ కమిటీ సభ్యులు గంట సంపత్, శాంసన్ సందీప్, గెలెన్, నోబుల్‌సన్, సువన్ డగ్లస్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ సభ్యులతో ఎంపీ అభ్యర్థి

నవతెలంగాణ - నిజాంపేట

నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బూత్ అధ్యక్షుల సమావేశంలో మెదక్ బిజెపి ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు పాల్గొన్నారు. మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి ఎం రఘునందన్ రావు నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామ తిరుమల స్వామి ఆలయంలో పెద్దమ్మ గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని మొదలుపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఎంతసేపు మందిని ముంచుడు తప్ప ఆయనకు తెలిసిందేమీ లేదని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు ఆరోపించారు. రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్‌కు వేల ఎకరాల భూములను పోలీసులను పెట్టి గుంజుకునీ లక్షల కోట్ల ఆస్తులు సంపాదించుకొని బిఆర్ఎస్ పార్టీ ఎంపీ సీటు కొనుక్కొని సూట్ కేసులతో వస్తున్నాడని ఆరోపించారు. సూట్ కేసులతో వచ్చి సీటు కొనుక్కున్న వాళ్లు ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, నిజాంపేట మండల జడ్పిటిసి పంజా విజయ్ కుమార్, నందా రెడ్డి, ఉమ్మడి మండలాల సీనియర్ నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు రాగి రాములు.రామాయంపేట పార్టీ అధ్యక్షులు భాను, నిజాంపేట పార్టీ ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు ఆకుల రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రవీణ్, జాల పోచయ్య, రాజిరెడ్డి చంద్రశేఖర్, తిరుపతి, సంజీవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏసీపీ

నవతెలంగాణ-బెజ్జంకి



మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను ఏసీపీ మధు అదివారం ఆకస్మికంగా సంద ర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఏసీపీ సూచించినట్లు ఎస్ఐ క్రిష్ణారెడ్డి తెలిపారు.

అందే భాస్కర్‌కు యువపురస్కారం

నవతెలంగాణ-మిరు దొడ్డి



డప్పుతో ఎంతోమందిని సంతోషంగా ఆప్యాయంగా పలకరించే డప్పు అందే భాస్కర్ సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం అందే గ్రామానికి చెందిన వ్యక్తి. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతూ డప్పుతో దర్శించే అందే భాస్కర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉస్తాద్ బిస్మిల్లా యువ పురస్కారం అవార్డును అందుకున్నాడు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
సిద్దిపేట
సోమవారం | 25 మార్చి 2024 | www.navatelangana.com

నిత్యాన్న దాన సత్రానికి విరాళం



నవ తెలంగాణ-కొమురవెల్లి

మల్లికార్జున స్వామి వారి నిత్యాన్నదాన సత్రానికి ఆదివారం కరీంనగర్ జిల్లా అలుగునూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇనుకొండ మల్లారెడ్డి రాధా దంపతులు రూ.50,116లు విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, కమిటీ సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం హుస్నాబాద్ పట్టణంలో రెవిన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చర్యలు చేపట్టినట్లు డివిజన్ అధికారి రాంమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎస్ఐ తోట మహేష్, డిప్యూటీ తహసిల్దార్ ఆర్డీవో ఆఫీస్ దేవేంద్ర, ఎలక్షన్ డిటి రుక్మిణి తదితరులు పాల్గొన్నారు..

గజ్వేల్ బీఆర్ఎస్‌లో "రగడ"

- గజ్వేల్‌ను గాలికి వదిలిన కేసీఆర్
- ఎంపీ టికెట్ దక్కకపోవడంతో వంటేరు అసంతృప్తి





నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గం నుంచి 2014, 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు విజయం సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు నియోజకవర్గాన్ని గాలికి వదిలినట్లు కనిపిస్తుంది. నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పార్టీ నేతల్లో అసంతృప్తి తో పాటు విభేదాలు తారాస్థాయికి చేరాయి. పార్టీ సీనియర్ల మధ్యన విభేదాలు రోడ్డుకు ఎక్కాయి.

ఈ విషయంలో కెసిఆర్ పట్టించుకోవడం లేదని విమర్శలు సొంత పార్టీలోనే చేస్తున్నారు. అధికారంలో ఉండగా నియోజకవర్గాన్ని పట్టించుకోని కెసిఆర్ అధికారం కోల్పోయిన తర్వాత కూడా గజ్వేల్ ను పట్టించుకోవడంలేదని దీంతో కార్యకర్తలు ఇతర పార్టీల వైపు కొందరు వెళ్లిపోగా మరికొందరు తొంగి చూస్తున్నారు. అంతేకాకుండా మున్సిపల్, మండల పరిషత్ పదవులను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటున్నా కనీసం కెసిఆర్ నోరు తెరవలేదు. పార్టీ క్యాడర్ పూర్తిగా నిర్వీరమవుతుందని చెప్పాలి. పార్లమెంటు ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో అభ్యర్థి ఎమ్మెల్సీ మాజీ కలెక్టర్ వెంకట్రాంరెడ్డిని రంగంలో దించారు. గెలుపు ఓటములు పక్కకు పెడితే నియోజకవర్గంలో అగ్ర నేతలే దారితప్పి పయనిస్తున్నారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. అధికారం ఉన్నప్పటికీ స్థానికంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ చెందిన వారు కాకపోవడంతో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి హోదాలో నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఏకతాటిపైకి తీసుకొస్తున్నారు. ఈ విషయంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కూడా నోరు తెరవడం లేదు. ఎన్నికల తర్వాత గజ్వేల్ నియోజకవర్గానికి కేసీఆర్ వస్తారని కార్యకర్తలు నాయకులు ఎదురుచూసినప్పటికీ ఫలితం లేకపోయింది. కాలుకు గాయమై ఆరోగ్యం నయమైనప్పటికీ వివిధ పార్టీ మీటింగ్ లో పాల్గొంటున్న కేసీఆర్ తన సొంత నియోజకవర్గంలో గజ్వేల్ కేంద్రానికి ముఖం చూపటం లేదని కార్యకర్తలు, నాయకుల్లో అసంతృప్తి సెగలు చెలరేగుతున్నాయి. ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డికి మెదక్ పార్లమెంటు స్థానం ఇస్తారని అసెంబ్లీ ఎన్నికల నాటి నుండి ప్రచారం జరుగుతున్నా చివరకు ఆ పదవి చేజారిపోవడంతో వంటేరు ప్రతాప్ రెడ్డి ఆగ్రహానికి గురై సొంత పార్టీ నేతలపైనే విమర్శలు చేశారు. దీని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సైతం ఖండించలేదు. పార్టీ కోసం 2018 పని చేస్తున్న వంటేరు ప్రతాప్ రెడ్డికి పార్లమెంటు స్థానం దక్కవలసి ఉంది. కానీ పార్టీలో కొందరు వంటేరు టికెట్ ఇస్తే తాము పని చేయబోమని బహిరంగంగా నియోజకవర్గంలో ప్రచారం చేయడం 2023లో గెలుపొందిన ఆ పార్టీ ఎమ్మెల్యేలు కొందరు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడంతో గెలుపు కష్టంగా మారిందని ఈ పరిస్థితుల్లో వంటేరు టికెట్ ఇస్తే గెలుపు ఎలా ఉంటుందో అని ఊహించిన పార్టీ అధిష్టానం అనూన్యంగా మాజీ కలెక్టర్ వెంకట్రాం రెడ్డిని రంగంలో దించింది. వెంకట్ రామ్ రెడ్డి సైతం అసంతృత్తోనే పోటీలో దిగినట్లు పార్టీ కార్యకర్తలు ద్వారా తెలుస్తుంది. వెంకటరామిరెడ్డి సైతం వెనకడుగు వేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు మెదక్ పార్లమెంట్ స్థానం కట్టబెట్టి అవకాశం ఉండేది. దీంతో హరీష్ రావు రంగంలో దిగి మాజీ కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని మెదక్ పార్లమెంట్ స్థానంలో పోటీ చేయాలని తాను ముందుండి గెలిపిస్తానని ప్రాధేయపడినట్లు పార్టీ సీనియర్లు చెప్పుకుంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గం లో ప్రతి మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో మూడు నాలుగు గ్రూపులను నేతలు పోషిస్తున్నారు. మరోపక్క కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి సైతం ఆ పార్టీ కార్యకర్తలను కాంగ్రెస్కు రావాలని కాంగ్రెస్ డోర్ తెరిచినట్లు ఆయన చెప్తున్నారు. వంటేరు ప్రతాప్ రెడ్డి మాత్రం కాంగ్రెస్లోకి రావద్దని పత్రికముఖంగా నరసారెడ్డి చెప్పడం చర్చనీయాంశంగా మారింది. గజ్వేల్ బి ఆర్ ఎస్ పార్టీ లో ఉన్న విభేదాలు పార్లమెంట్ ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం లేకపోలేదని పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గ కేంద్రానికి కెసిఆర్ వస్తే తప్ప కార్యకర్తలు నాయకులు తృప్తిగా పని చేసే అవకాశం లేదు. పార్టీలో విభేదాలను పూర్తిగా నిర్వీర్యం చేయాలంటే కెసిఆర్ గజ్వేల్ లో తిష్ట వేయవలసిందిగా పార్టీ నాయకులు అంటున్నారు.

విద్యారంగానికి నిధులు కేటాయించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చొప్పరి రవి కుమార్



నవతెలంగాణ-చేర్యాల

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగానికి సరిపోను నిధులను కేటాయించడం లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు చొప్పరి రవి కుమార్ అన్నారు. ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ మహాసభ ఆదివారం చేర్యాల మండల కేంద్రంలో ఆముదాల రంజిత్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మహాసభలో రవి కుమార్ మాట్లాడుతూ విద్యారంగానికి బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం 10 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం నిధులను కేటాయించాలని కోరారు. ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు విడుదల కోసం, చేర్యాల డివిజన్‌లో పీజీ కళాశాల ఏర్పాటు కోసం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం నూతన డివిజన్ కమిటీ 13 మందితో ఎన్నుకున్నారు. మహాసభలో అత్తిని హారిక, తాడూరి భరత్, తాడూరి విక్రమ్, పుర్మ రాకేష్ రెడ్డి, నాగపురి కిరణ్, మహేష్, శివ, సంజీవ్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

గూడ్స్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గం



నవతెలంగాణ-నంగునూరు + మండల కేంద్రంలో ఆదివారం నల్ల పోచమ్మ గూడ్స్ ఆటో యూనియన్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. మాజీ, తాజా ప్రజాప్రతినిధుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా కోల భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా దేవులపల్లి ప్రసాద్, కోశాధికారిగా తోట హరీష్, ప్రధానకార్యదర్శిగా కె.భూపాల్ రెడ్డి, కూడలి అజయ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా ఎం.డీ.ఇమ్రాన్, రాగుల కనకయ్య, గాడిచెర్ల సంపత్, గుంటిపల్లి ఎల్లదాస్, బండి రాజు, కాశ బోయిన రవికాంత్, దేవులపల్లి మహేందర్, వానరాశి శ్రీనివాస్, కృష్ణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కోల మహేందర్ గౌడ్, దేవులపల్లి యాదగిరి, వెంకట్రామిరెడ్డి,రజినీకర్ రెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్పీ వెంటే మేము



నవతెలంగాణ-బెజ్జంకి

బడుగుల సంక్షేమం కోసం తన అత్యున్నత ప్రభుత్వ ఉద్యోగాన్ని త్యజించి రాజకీయ రంగ ప్రవేశం చేసిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెంటే ఉంటామని మాజీ బీఎస్పీ మానకొండూర్ నియోజకవర్గ అధ్యక్షుడు బోనగిరి ప్రభాకర్ ఆదివారం స్పష్టం చేశారు. తనతో పాటు పలువురు బీఎస్పీ నాయకులు శనివారం తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్పీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరినట్టు ప్రభాకర్ తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్పీ సూచనలతో బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ విజయానికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు.

ప్రతి రోజు ధ్యానం చేయాలి



నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రతి రోజు ఒక అరగంట ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని, ఒత్తిడి నుంచి బయటపడతామని హార్ట్ ఫుల్ నెస్ జోనల్ కోఆర్డినేటర్ స్వరూప రాణి అన్నారు. సిద్దిపేట హార్ట్ ఫుల్ నెస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో సిద్దిపేట స్పిరుచువాలిటీ మహోత్సవం బూరుగుపల్లిలో నిర్వహించారు. యస్ యస్ వై, పిరమిడ్ సొసైటీ, పతంజలి, చిన్మయ మిషన్, ఓంశాంతి, సిద్దిపేట ధార్మిక ఉత్సవ సమితి, అమర్నాథ్ సేవా సంస్థ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ తప్పనిసరిగా యోగా చేయాలని అన్ని మతాల సారం ఒకటేనన్నారు. వివిధ సంస్థల ప్రతినిధులు కుమ్మరి కుంటరమేష్, ఎజాస్ అహ్మద్, భీమేశ్వర ప్రసాద్, కోఆర్డినేటర్ వడ్డేపల్లి నగేష్ , మేనేజర్ దిలీప్, ట్రైనర్స్ గందె రమ్యశ్రీ, ఉప్పరపల్లి భారతి, మహేందర్, విద్యాసాగర్, చేర్యాల విజయ్, వి లక్ష్మణ చారి పాల్గొన్నారు.


మండల అధ్యక్షుడిగా గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా



నవతెలంగాణ-ములుగు

ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా తననే కొనసాగిస్తారని గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా తెలిపారు. ఈ విషయమై పిసిసి ఇన్చార్జ్, ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌ను కలిశామని ఎన్నికలవేళ మార్పులు వుండవని తూంకుంట నర్సారెడ్డికి వివరించినట్టు తెలిపారు. మండల పరిధిలోని ములుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తాను మార్చి మామిడాల గ్రామానికి చెందిన తమల శ్రీనివాసును నియమిస్తున్నట్లు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి నియామక పత్రం ఇచ్చారని, దాంతో మండల పార్టీ అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఇచ్చిన నియామక పత్రాన్ని గాంధీభవన్‌లో పీసీసీ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్‌కు చూయించారు. తూముకుంట నర్సారెడ్డితో పిసిసి ఇన్చార్జ్ ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ మాట్లాడి మండల అధ్యక్షున్ని ఎలక్షన్ టైంలో మార్చరాదని ఇప్పుడు మండల పార్టీ అధ్యక్షులుగా గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తానే కొనసాగుతారని చెప్పినట్టు ఆయన తెలిపారు.

ఎలక్షన్ కోడ్‌ను ఉల్లంఘించిన బీఆర్ఎస్ పార్టీ



నవ తెలంగాణ - సిద్దిపేట

ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న కూడా సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పెట్టిన ఫ్లెక్సీ నీ తొలగించకుండా, ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించారని టి పి సి సి మెంబర్ దరిపల్లి చంద్రం మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ దీనిపై ఎలక్షన్ కమీషన్ కు పిర్యాదు చేస్తామని అన్నారు. తక్షణమే ఫ్లెక్సీ నీ తొలగించాలని అన్నారు. ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించినందుకు చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, సిద్దిపేట నియోజకవర్గ అధ్యక్షులు బడేకోల్ రాకేష్ యాదవ్, నాయకులు మొగిలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఓ ఏఈఓ విందుకు హజరైన నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సౌమ్య,ఎఓ రజని కాంత్‌ల వివాహ విందుకు మర్కుక్ బీఆర్ఎస్ బీసీ సెల్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ హజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో విష్ణు వర్ధన్ రెడ్డి, నాయకులు మొర్సు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నవీన్,రాజు,తదితరులున్నారు.

నిజాన్ని నిర్భయంగా రాయాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాసినప్పుడే ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందని డీసీసీ సిద్దిపేట అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ డైరీని టీజేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బింగి స్వామి నర్సారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు నిజాన్ని నిర్భయంగా రాయాలని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. గత పాలకులు జర్నలిస్టులను మరిచారని జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గతంలో అనేకసార్లు కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇచ్చిందని గుర్తు చేశారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, పార్టీని ప్రజలు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సిద్దల రవి, తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌ల బహిష్కరణ అసత్యం

నవ తెలంగాణ - మిరు దొడ్డి

అక్బర్ పేట ఖాజీపూర్ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులను బహిష్కరించినట్లు అసత్య ఆరోపణలు చేయడం బాధాకరమని గ్రామస్తులు పంచాయతీ కార్యలయం వద్ద నిరసన తెలిపారు. గ్రామానికి ప్రధాన ఆదాయం పెద్ద చెరువని దాని ద్వారానే గ్రామానికి ఆస్తులను కొన్నామన్నారు. పెద్దచెరువు, సర్కార్ మామిండ్ల తోట ద్వారా వచ్చే ఆదాయంతో గ్రామంలో 25 ఎకరాల భూములు కొన్నామన్నారు. సుమారుగా రూ.8 కోట్లతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు. కొందరు గ్రామ అభివృద్ధి కమిటీ పరిధిలో ఉన్న పెద్ద చెరువును స్వాధీన పరుచుకోవాలని చూస్తున్నారని అన్నారు. ముదిరాజ్ కులానికిచెందిన వారు గ్రామ డెవలప్ మెంట్ కమిటీలో ఉండి కూడా స్వార్ధ రాజకీయం కోసం అసత్య ప్రచారం చేయడం సరికాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ - కొండపాక

మండల పరిధిలోని దుద్దెడ గ్రామ అంబేద్కర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం రోజున ఎన్నుకున్నారు సంఘం అధ్యక్షులుగా బాకి రాజు, ప్రధాన కార్యదర్శిగా రోశిలి కిషన్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కమిటీ కోశాధికారిగా కౌడాయపల్లి ఎల్లం, ఉపాధ్యక్షులుగా చినిగారి రామకృష్ణ, కొమ్ము నర్సింలుటీ సహాయ కార్యదర్శిలుగా రోసిలి నాగరాజు, పల్లె అరుణ్, క్రీడల కార్యదర్శిగా పల్లె సంపత్, ప్రచార కార్యదర్శిగా బాకి రాజశేఖర్, రోశిలి కరుణాకర్, సాంస్కృతిక కార్యదర్శిగా పల్లె బాబు, కార్యనిర్వహణ అధికారిగా పిల్లి శివరాజ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ ముఖ్య సలహాదారులు రోశిలి బిక్షపతి, బాకి ప్రభాకర్, పిల్లి యాదయ్య, సీనియర్ సభ్యులు కొమ్ము మల్లికార్జున్, పల్లె యాదగిరి, కొమ్ము స్వామి, బాకి రవి, పిల్లి అశ్వద్ధామ, కొమ్ము లక్ష్మణ్, రాంపురం రాజు, చిట్యాల నరసింహులు, కొమ్ము నరేష్, పల్లె భూపతి రాజు, పల్లె రాజశేఖర్, బండమీది మహేష్, బాకి కరుణాకర్, పల్లె రవి, కోడూరి రాజు, కాటపాక సంపత్, బాకి బాలకిషన్, కొమ్ము రాజు, చిన్ననర్సు కరుణాకర్ , పల్లె మనోజ్,పిల్లి రాజు, బాకి నరేష్ పాల్గొన్నారు.

నర్సారెడ్డి గురించి మాట్లాడే అర్హత ప్రతాపరెడ్డికి లేదు



నవ తెలంగాణ - కొండపాక

డి సి సి అధ్యక్షుడు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పై విమర్శలు చేసే అర్హత బిఆర్ఎస్ నాయకుడు వంటేరు ప్రతాపరెడ్డికి లేదని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగారావు అన్నాడు. ఆదివారం వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అవకాశం కోసం, స్వార్ధ రాజకీయం కోసం పూటకో పార్టీ మార్చే ప్రతాపరెడ్డి ఇతరుల గురించి మాట్లాడే నైతికత లేదన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కోసం పాటుపడిన నర్సారెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. మళ్లీ ఒకసారి అలా మాట్లాడితే గ్రామాల్లో ప్రతాపరెడ్డిని తిరగనివ్వమన్నారు. మెదక్ పార్లమెంట్ టికెట్ ఎవరికి ఇచ్చినా గెలుపు కోసం ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేస్తారన్నారు. మెదక్ ఎంపీ స్థానం పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్ట పరశు రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు పంజా అఖిల్, ఉపాధ్యక్షుడు పంజా చిరంజీవి, సోషల్ మీడియా ఇంచార్జ్ మెరుగు ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆహా గోలి సోడా కంపెనీ ప్రారంభించిన చైర్మన్



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఆహా గోలి సోడా కంపెనీ ఎంతగానో ఉపయోగపడుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి అన్నారు. ఆదివారంగజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డు లో గల హరిత హోటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన ఆహా గోలి సోడా కంపెనీను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహా గోలి సోడ కంపెనీ యజమాని సాయి రామ్ కు అభినందనలు తెలిపారు. గజ్వేల్ పట్టణం దినదిన అభివృద్ధి చెందుతుందని వ్యాపారానికి అనుకూల ప్రాంతమన్నారు. యువత స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవి కాలంలో గోలి సోడా కు మంచి గిరాకీ ఉంటుందని, వినియోగ దారుల మన్నన పొందే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. నాణ్యమైన నీటితో గోలి సోడను వినియోగదారులకి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పంబాల అర్చన శివకుమార్, నాయకులు రాజులు, నవీన్ కుమార్, కిషన్, నాగేంద్రం, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

చీలాపూర్‌లో ఘనంగా పోచమ్మ బోనాలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలోని చీలాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అదివారం పోచమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ఊరేగింపుగా వెళ్లి గ్రామ దేవత పోచమ్మ ఆలయంలో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గౌడ సంఘ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

భక్తులపై తేనేటీగల దాడి

పోచమ్మ ఆలయంలో భక్తులు బోనాలతో మొక్కులు చెల్లింపులు చేసే సమయంలో తేనేటీగలు దాడి చేశాయి. తేనేటీగల దాడికి గురైన బాధితులను గ్రామస్తులు ఆరోగ్య కేంద్రానికి తరలించారు.



నర్సారెడ్డిని విమర్శించే నైతిక హక్కు ప్రతాప్ రెడ్డికి లేదు

కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని విమర్శించే నైతిక హక్కు వంటేరు ప్రతాప్ రెడ్డికి లేదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, గజ్వేల్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి వర్గల్ రంగారెడ్డిలు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని పాములపర్తిలో తాజా మాజీ సర్పంచ్ తిర్మల్ రెడ్డి నివాసంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ స్వార్ధ రాజకీయాలకు కేరాఫ్ ప్రతాప్ రెడ్డి అని,రాజకీయ జీవితంలో ఒక్క వార్డు సభ్యునిగా గెలువని వ్యక్తి ప్రతాప్ రెడ్డని విమర్శించారు. గజ్వేల్ లో నల్లాలకుంట బావి, పద్మశాలి భూమి కబ్జా చేసిన నాయకులు ఇప్పుడు నీ దగ్గరే ఉన్నారని వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికార అండతో భూకబ్జాలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. నిన్ను చూస్తే నర్సారెడ్డికి కాదు భయం నర్సారెడ్డిని చూస్తేనే నీకు భయమన్నారు. 2009 అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను ఓడించింది నర్సారెడ్డి కాదా , మా నాయకుని పై లేనిపోని ఆరోపణలు చేస్తే గతంలో కోపరేటివ్ ఎన్నికల్లో పట్టిన గతే ఇప్పుడు పునరావృతం అవుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి ఆస్తులు సంపాదించుకోవడం నీ నైజామన్నారు. మా నాయకుడు గత 40 సంవత్సరాలలో ప్రజాసేవలో ఉంటూ తన సొంత ఆస్తులు అమ్ముకుంటూ ప్రజాసేవ చేస్తున్నాడని అలాంటి నాయకుని పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ప్రతాప్ రెడ్డిని మళ్ళీ కాంగ్రెస్ పార్టీలకు రానిచ్చే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాములపర్తి తాజా మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డి, పాతూరు తాజా మాజీ సర్పంచ్ అరుణ నర్సింలు,మండల ఉపాధ్యక్షులు నర్సింలు,ర్యాకం యాదగిరి, పాములపర్తి తాజా మాజీ ఉపసర్పంచి పద్మా నర్సింలు, దామరకుంట గ్రామాధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్, నాయకులు వనం ఆంజనేయులు, క్రాంతి,రాజయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

వర్గల్ అంటే ప్రతాప్ రెడ్డి వెన్నులో వణుకు



నవతెలంగాణ-వర్గల్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డిని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని, ప్రతాప్ రెడ్డి పద్ధతి మార్చుకోని పక్షంలో గత సొసైటీ ఎన్నికల పరాభవం మరోసారి జరుగుతుందని గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి హెచ్చరించారు. ఆదివారం వర్గల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గల్ అంటేనే ప్రతాప్ రెడ్డికి వెన్నులో వణుకు పుడుతుందన్నారు. సర్పంచిగా, ఎంపీపీగా, పిఎసిఎస్ చైర్మన్‌గా, డీసీసీబీ అధ్యక్షుడిగా, గజ్వేల్ ఎమ్మెల్యేగా పనిచేసిన తూంకుంట నర్సారెడ్డి నియోజకవర్గంలో మచ్చలేని నాయకునిగా ఎదిగారన్నారు. ప్రతాప్ రెడ్డి ఆరోపిస్తున్న నల్లాల బావి, బట్టల మిల్లు, సింగాయపల్లి భూమిని కబ్జా చేసినట్లు నిరూపిస్తే పేదలకు పంచడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతాప్ రెడ్డి తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని ములుగు, వర్గల్, గజ్వేల్ ప్రాంతాలలో కబ్జాలకు పాల్పడి బెదిరింపులతో అక్రమ రిజిస్ట్రేషన్లు చేయించుకున్నారని ఆరోపించారు. 4 దశాబ్దాల క్రితం నయా పైసా లేని ప్రతాప్ రెడ్డి వందల కోట్ల రూపాయలు ఎలా సంపాదించాడో? చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారం, డబ్బు కోసం కాకుండా ప్రతాప్ రెడ్డి ఇప్పటి నుండైనా వ్యక్తిగా బ్రతికితే సమాజం గౌరవిస్తుందన్నారు. తమ పార్టీ కార్యకర్తలే తగిన బుద్ధి చెబుతారన్నారు.. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ రెడ్డి, మాజీ ఎంపీపీ మోహన్, ఎంపీటీసీలు శ్రీనివాస్, ప్రవీణ్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు సుల్తాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్, నాయకులు భాను గౌడ్, కరుణాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, నర్సింలు గౌడ్, గోవర్ధన్ రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, కిషన్ గౌడ్, గణేష్, నందు, యాదగిరి, బాలరాజు, బాలకష్టారెడ్డి, సంజీవులు గౌడ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.


నర్మెట గ్రామంలో కనువిప్పు కార్యక్రమం



నవతెలంగాణ -నంగునూరు

పోలీసు కళాబృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమం శనివారం రాత్రి నంగునూరు మండలం రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్మెట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, రాజగోపాల పేట ఎస్ఐ భాస్కర్ రెడ్డి లు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నూతనంగా ప్రవేశ పెట్టిన సీ-విజిల్ యాప్ పై వివరించారు. రోడ్డు ప్రమాదాలు దాని పర్యవసానాలు మోటార్ వాహనాల చట్టం గురించి అవగాహన కల్పించారు. మూఢనమ్మకాలు నమ్మవద్దని మంత్రాలు చేతబడులంటూ నయం చేస్తామని చెప్పుకునే వారి మాటలు నమ్మవద్దని, భాణామతి వాళ్లు చేశారు.. వీళ్ళు చేశారు.. ఏదైనా అనారోగ్యంగా ఉంటే ఆసుపత్రిలో చూపించుకోవాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంకు, ఏటీఎం కార్డు వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లో కూడా చెప్పవద్దని వాట్సప్ కు ఫోన్ కు ఎలాంటి మెసేజ్ వచ్చినా ఓపెన్ చేయవద్దని, స్పందించవద్దని పేర్కొన్నారు. వృద్ధులైన తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ , షీ టీమ్స్ జరుగుతున్న సైబర్ నేరాల గురించి పాటల ద్వారా, సిడిల ద్వారా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, హెల్మెట్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సభ్యులు బాలు, రాజు, రవీందర్, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారధి సభ్యులు రాజేష్, భాస్కర్, యాదగిరి, నర్సింలు, బాబు, మంజుల, రాజమణి, కన్నా శేఖర్ పాటలు, నాటకం రూపంలో ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న దర్శనానికి భారీగా భక్తులు



నవతెలంగాణ-కొమురవెల్లి 87

కోరిన కోర్కెలు తీర్చే కోరమీసాల కొమురెల్లి మల్లన్న, మమ్మేలు మల్లన్న అంటూ ఆదివారం భారీ సంఖ్యలో భక్తులు మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. 10వ వారం సందర్భంగా సుమారు 20 వేల మంది దర్శించుకున్నట్టు ఆలయ వర్గాలు తెలిపాయి. ఆలయ పరిసరాలన్నీ జనసంద్రంతో నిండి కళకళలాడాయి. వేకువ జాము నుంచే పోటెత్తిన భక్తులు మొదట తలనీలాలు సమర్పించారు. ధర్మగుండంలో స్నానాలు చేసి భక్తులు దేవదేవునికి బోనం నివేదించి పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. కోర్కెలు నెరవేరిన భక్తులు కానుకలను సమర్పించారు. కోరుకున్న భక్తులు గంగరేగు చెట్టుకు ముడుపులు కట్టారు. భక్తులు బస చేసిన ప్రాంతాల్లో, గంగరేగు చెట్టు వద్ద, ఆలయ ముఖ మండపంలో పట్నాలు వేశారు. చీర సారెలు ఒడిబియ్యం సమర్పించేందుకు శీఘ్ర, అతి శీఘ్ర, ధర్మ దర్శనాల ద్వారా వెళ్లి స్వామిని దర్శించారు. స్వామి వారి దర్శనానికి సుమారు 3 గంటల సమయం పట్టింది. అనంతరం విజయచల గుట్టపై ఉన్న ఎల్లమ్మ తల్లికి ఒడిబియ్యం పోసి బెల్లం పాయసం, కల్లుసాక పోసి బోనాలు నివేదించి మొక్కులు తీర్చుకున్నారు. పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, ఆలయ ఈవో బాలాజీ శర్మ, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పరిశీలించారు. చేర్యాల సిఐ ఎల్ శ్రీను కొమురవెల్లి ఎస్ఐ నాగరాజు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

భూకబ్జా దారులకు కాంగ్రెస్ పార్టీలో చోటు లేదు

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండలం పరిధిలోని మునిగడప గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంటేరు ప్రతాపరెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడన్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డిపైన చేసిన వ్యాఖ్యలను గజ్వేల్ సమాజం నమ్మదన్నారు. నర్సారెడ్డి ప్రతి కార్యకర్తను చేరదీసి అక్కున చేర్చుకుంటాడన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరే వ్యక్తి ప్రతాపరెడ్డి అని ఎద్దేవా చేశారు. కార్యకర్తలను, ప్రజలను మోసం చేసే వ్యక్తులను కాంగ్రెస్ పార్టీ సహించదన్నారు.